ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 21, జూలై 2025    16 పేజీలు




## నేటి ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

16 లో..





# కట్టెల పొయ్యిలకు.. స్వస్తి

- ఇక గ్యాస్ పై భోజనం తయారీ
- పాఠశాలలకు ఇవ్వనున్న గ్యాస్ కనెక్షన్లు
- పాఠశాలలకు చేరిన వంట పాత్రలు
- ఆగస్టు 15 నాటికి పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త

గృహాల్లో, హోటల్స్ లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఎక్కడ చూసినా గ్యాస్ పైనే వంటలు తయారీ చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ లేని వారంటూ లేరు. కేంద్ర ప్రభుత్వము వివిధ పథకాల కింద ప్రజలకు, విద్యాసంస్థలకు, వసతి గృహాలకు గ్యాస్ కనెక్షన్స్ అందజేస్తుంది. కట్టెల పొయ్యి పై వంటలు తయారు చేసే పరిస్థితి ఎక్కడా లేదు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఎక్కడ చూసినా వంట గ్యాస్ దర్శనమిస్తున్న సంగతి తెలిసింది. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో పనులతో బిజీగా గడిపే ప్రజలు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ గ్యాస్ లేకపోతే ఇబ్బందులు పడుతున్నారు. సమయం ఆదా కావాలంటే తక్కువ సమయంలో గృహాల్లో పనులు పూర్తిచేసుకుని ఉద్యోగాలకు, వ్యాపారాలకు వివిధ పనులకు వెళ్లాలంటే గ్యాస్ పొయ్యిలు తప్పనిసరి అయింది. అందుకే ప్రభుత్వాలు విరివిగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తూ అడిగిన వారందరికీ అందజేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము సబ్సిడీ కూడా ఇస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వము గృహజ్యోతి పథకం ద్వారా 500 రూపాయలకు సిలిండర్ అందిస్తుంది. దీంతో ఎంతోమందికి ప్రయోజనం కలగడంతో పాటు గ్యాస్ కనెక్షన్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సైతం గ్యాస్ పైనే వంటలను తయారు చేస్తూ సకాలంలో పిల్లలకు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా భోజనం తయారీకి గ్యాస్ కనెక్షన్లను ఇచ్చేందుకు ప్రభుత్వము నిర్ణయించింది.

2వ పేజీలో...

## పెద్ద ఆసుపత్రిలో.. పేదల ఇక్కట్లు

- దశాబ్ద కాలంగా అడ్రస్ లేని అంబులెన్స్..
- స్పందించని ప్రభుత్వం..
- వంద పడకలుగా మారినా.. మారని దుస్థితి

ఇల్లందు, ప్రభాతవార్త

ఇల్లందు నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం.. ఇక్కడ పేద ప్రజానీకమే ఎక్కువ.. ఇల్లందు పట్టణం, మండలం




16 లో..

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా.. దండి సురేష్

### సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్‌రెడ్డి



మధిర జూలై 20 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా దండి సురేష్ సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో లోని రెడ్డి గార్డెన్స్ కళ్యాణమండపంలో రెండు రోజులపాటు నిర్వహించిన సిపిఐ 23వ జిల్లా మహాసభలు ఆదివారం ముగిశాయి. మహాసభలలో 91 మందితో కౌన్సిల్ ను 29 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సాంప్రదాయ కమ్యూనిస్టు కుటుంబం లో జన్మించారు. విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో పనిచేసిన సురేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఇప్పటివరకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న సురేష్ 23వ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జితేందర్ రెడ్డి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జన్మించారు. విద్యార్థి యువజన

2 లో..

## కట్టెల పొయ్యిలకు స్వస్తి

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఆవిర్భవించింది. నాటినుండి మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో మహిళా ఏజెన్సీల సభ్యులు కట్టెల పొయ్యిల మీద తయారు చేస్తున్నారు. దీంతో నానా ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. విపరీతమైన పొగతో భోజనం తయారు చేస్తున్న మహిళలు అవస్థలు పడుతున్నారు. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో పొయ్యిల మీద మధ్యాహ్న భోజనాన్ని తయారుచేసిన మహిళలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం కట్టెల పొయ్యిల మీదనే మధ్యాహ్న భోజనం తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ కట్టెల పొయ్యి మీద భోజనం, కూరలు తయారు చేసే సమయంలో తీవ్రమైన పొగ మహిళలను ఇబ్బందులకు గురిచేస్తుంది. పలు పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయటే వంటలను తయారు చేస్తున్నారు. దీంతో పొగ చుట్టుముట్టుతుంది. విద్యార్థులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాకాలంలో కట్టెల పొయ్యి మీద వంటలు తయారు చేయడం మరింత ఇబ్బందిగా మారింది. కట్టెలు మండకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వము సర్కారు పాఠశాలలకు వంట గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 15 నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు అందజేసే ప్రక్రియ పూర్తి చేయించాలని ప్రభుత్వము ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. భోజన పథకం నిర్వహణ మహిళ సంఘాలకు అప్పగించారు. ఏజెన్సీల మహిళలే భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఇక గ్యాస్ సరఫరాకు విద్యాశాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్ని పాఠశాలల్లో భోజన పథకం అమలు జరుగుతుంది ఎన్ని గ్యాస్ కనెక్షన్లు అవసరం అవుతాయో లెక్కలేస్తున్నారు. పక్క కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇది ఇలా ఉండగా భోజన పథకం నిర్వాహకులకు ప్రభుత్వము గ్యాస్ సిలిండర్, స్టవ్ ఉచితంగా ఇస్తారు. గ్యాస్ మాత్రం భోజన పథక నిర్వాహకులు తెచ్చుకోవాల్సిందే. ప్రాథమిక పాఠశాలలకు ఒక్క భోజనానికి రూ 6.19 పైసలు, ఉన్నత పాఠశాలలకు రూ. 10.67 పైసలు ఇస్తారు. గుడ్డుకు రూ. 6 తో పాటు నెలవారి వేతనం కింద వంట కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడువేల రూపాయలు చెల్లిస్తారు. మధ్యాహ్నం భోజన పథక కార్మికులకు గౌరవ వేతనం కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అంటున్నారు. నెలవారీగా బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తున్నామని వాపోతున్నారు. నాలుగైదు మాసాలకోసారి బిల్లులు చెల్లిస్తుండడంతో చేసిన అప్పులకు వడ్డీ చెల్లించడమే సరిపోతుందని కష్టపడినందుకు ఫలితం దక్కటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల బిల్లులతోపాటుఈ విద్యా సంవత్సరం జూన్ నెల బిల్లులు కూడా మంజూరు కాలేదు. జూలై మాసం కూడా పూర్తికావస్తుంది. నెలల తరబడి బిల్లు లు రాకపోవడం తో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు అంటున్నారు. కాగా వంటల తయారీకి నాణ్యమైన పాత్రలు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వంట పాత్రలను భోజన పథకం అమలవుతున్న పాఠశాలలకు చేర్చారు. ఇక గ్యాస్ కనెక్షన్లు చేర్చాల్సి ఉంది. జిల్లా కలెక్టర్ల అధ్యక్షత న జిల్లా స్టీరింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ ఉంటుంది. మండల స్థాయిలో తహసిల్దార్ చైర్మన్ గా మండల కమిటీలను ఏర్పాటు చేస్తారు. త్వరలో సమావేశాలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించి గ్యాస్ కనెక్షన్లు అందజేసే ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో భోజన పథక నిర్వహణ ఏజెన్సీల మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ తో పాటు గ్యాస్ కు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వం భరిస్తే బాగుంటుందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. నిండు సిలిండర్లు అందజేయాలని కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గ్యాస్ కనెక్షన్లు అందజేస్తుండడంతో కార్మికుల ఇబ్బందులు తొలగుతున్నాయి.

## సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యమాలలో పనిచేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో సుదీర్ఘకాలం జిల్లా రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తించారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేస్తున్నారు, వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు భాగం హేమంతరావు మహమ్మద్ మోలానా తదితరులు నూతన నాయకత్వాన్ని అభినందించారు.

# విద్యారంగంలో వినూత్న మార్పులు

- "యు సీటింగ్ " ఆసక్తికరమైన ప్రయోగం
- విద్యావ్యవస్థలో మార్పులు రావాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతీవిద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని ప్రభుత్వం "యు సీటింగ్ " పద్ధతికి ఆదేశాలు జారీ చేసిందని, ఇందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతిగదిలో సీటింగ్ అమరిక "యు" ఆకారంలో ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యు సీటింగ్ వల్ల విద్యార్థులందరి కాన్సంట్రేషన్ ఉపాధ్యాయుల బోధనవైపు ఉండి వారి అభ్యసన మెరుగవుతుందని అన్నారు. తరగతి గది విస్తీర్ణం, అందులోఉండే విద్యార్థులసంఖ్యను బట్టి యు అకార సీటింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్తున్న కలెక్టర్ మాటల్లోనే యు సీటింగ్ ప్రయోజనాలు తరగతిగదిలో ఈ విధానంలో కూర్చోబెడితే విద్యార్థుల మధ్య అసమానతలను తొలగిపోయి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. పాఠ్యాంశాల భోదన విషయంలో వెనుకభాగంలో కూర్చున్న విద్యార్థులను పరిశీలించడం పూర్తిస్థాయిలో వీలుకాదు కానీ యు ఆకారంలో ఈ సీటింగ్ విధానంవల్ల ప్రతి ఒక్కరిని దగ్గరగా, సులభంగా వింటున్నారా లేదా అని తెలుసుకోవచ్చునన్నారు. అలాగేబ్యాక్ బెంచి స్టూడెంట్స్, సరిగ్గా చదవరు



అని ముద్రపడిన వారిలో ఈ పద్ధతి ద్వారా వారి ఏకగ్రతను, సామర్థ్యాలను పెంపొందించ వచ్చునని, తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా కదలగల సౌకర్యం ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తక్కువగా ఉన్న తరగతులలో, చిన్న సమూహాలలో బోధనకు, ఉపాధ్యాయుల వ్యక్తిగత పరిశీలనకు అనువుగా ఉంటుందన్నారు. విద్యార్థులను వరుసలో జతచేయడం, విద్యార్థులు వారి పక్కన కూర్చున్న వారితో సులభంగా అభ్యాసాన్ని పంచుకోవడం వీలవుతుందన్నారు. పరధ్యానంగా ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు సులభంగా గమనించవచ్చునని, యు ఆకారంలో ఉండే సీటింగ్ ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఇంటరాక్షన్‌ను పెంచుతుందన్నారు. సాధారణంగా మాట్లాడటానికి ఇష్టపడని విద్యార్థులకు యు ఆకారంలో సీటింగ్ అమర్చినప్పుడు తరగతి గదిలో చురుగ్గా ఉంటారన్నారు .అంతే కాకుండా ఈ సీటింగ్ పద్ధతిలో విద్యార్థుల మనోధైర్యాన్ని మెరుగవుతుందని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడిని, బ్లాక్ బోర్డును, ఇతర క్లాస్‌మేట్స్‌ను చూడగలరని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థులందరితో మాట్లాడగలరని, ఇతర విద్యార్థుల మాట వినడానికి, వారితో చర్చించడానికి సహాయపడుతుందని,తరగతి గదిలో విద్యార్థులందరూ ఏం చేస్తున్నారో ఉపాధ్యాయుడు సులువుగా గమనించవచ్చునని, విద్యార్థులు తరగతుల్లో మరింత శ్రద్ధ పెట్టేందుకు సహాయపడుతుందన్నారు. సమూహ అభ్యసన సులభమౌతుందని, నలుగురు నుండి ఆరుగురు విద్యార్థులతో కూడిన చిన్న సమూహాల ఏర్పరిచవలసిన అవసరం వచ్చినప్పుడు, విద్యార్థులు త్వరగా మరొక జత డెస్క్‌ల వైపు తిరిగి ఒక సమూహాన్ని ఏర్పాటు చేసుకోనీ గ్రూప్ వర్క్ చేసుకోవచ్చునన్నారు. బహుళ తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు ఈ సీటింగ్ అమరిక విజయవంతంగా తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు తమ పాఠ్యాంశ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, ఉపాధ్యాయులతో ముఖాముఖి సంభాషించడానికి కూడ చాలా అనువుగా ఉంటుందన్నారు. ప్రయోగత్మకంగా అమలు అయ్యే ఈ పద్ధతి వల్ల విద్యార్థులకు మెడ లేదా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సీటింగ్‌లో మార్పు చేయాలని ఆదేశించామన్నారు. కాగా, ఇప్పటికే పాఠశాలలో అమలవుతున్న డిజిటల్ బోధన వల్ల ఎంతోమంది విద్యార్థులలో గణనీయమైన అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యాయని, ఇక యు సీటింగ్ వల్ల ప్రైమరీ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు యు టర్న్ అవ్వాలని తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.

## ప్రమాణ స్వీకారంలో పాల్గొననున్న ఐటీ మంత్రి

కాటారం, జూలై 20, ప్రభాతవార్త



నేడు ఉదయం 11గంటలకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని గ్రంధాలయం జయశంకర్ భూపాలపల్లిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కోట రాజబాబుకు జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవంకుతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరూ కార్యక్రమానికి హాజరై విజయోత్సవాన్ని ఘనంగా చేయవలసిందిగా ..కాంగ్రెస్ పార్టీ కాటారం..మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## రైతులకు సరిపడా యూరియా అందించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలి

నర్సంపేట, జూలై 20, ప్రభాతవార్త



రైతుల ప్రస్తుత తక్షణ అవసరాలైన సరిపడా యూరియా, పంట రుణాలు రెండు లక్షల రుణమాఫీని భేశరతుగా అందించి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, సావిత్రి, రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్లయ్య, ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, సహాయ కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, ఏఐఎడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామిల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ప్రస్తుత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజనల్లో గత సంవత్సరం కంటే 40 శాతం తక్కువ పంటలు వేసిన అందుకు తగిన విధంగా సరైన వ్యవసాయ ప్రణాళిక రూపొందించి పంట రుణాలు ఎరువులు, రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని రైతుల పంటలకు సరిపడా యూరియా దొరకకా రోజంతా లైన్‌లో నిలబడి అష్ట కష్టాలు పడితే ఒకటి రెండు బస్తాలకు మించి ఇవ్వడం లేదని మరోవైపు రైతుల్లో కన్ఫ్యూజన్ నింపే విధంగా సరిపడా ఉందని ఒక వైపు ప్రత్యామ్నాయంగా వెతకాలని మరోవైపు డీలర్లే కృత్తిమ కొతరతను సృష్టిస్తున్నారని ఇంకోవైపు పరస్పర విరుద్ధమైన ప్రకటనలతో కలం వెళ్లబుచుతూ రైతులు యూరియా కొరతను మాత్రం తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పోతుగంటి కాశి వస్సుల కిరణ్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, జూలై 20, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఆదివారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు సమిష్టిగా చేయి చేయి కలిపి అధిక మెజార్టీ వచ్చే విధంగా చేయాలన్నారు. నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు, కల్పిస్తూ రైతులకు మోటర్ పంప్‌సెట్లు, పైపులు అందుబాటులో ఉంచే విధంగా చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసినటువంటి అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నాన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం అందేవిధంగా చేశామన్నారు. మండల పార్టీ అధ్యక్షులుసుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, వంగేటి అశోక్, మోతె జైపాల్‌రెడ్డి, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, నాతి వెంకటేశ్వర్లు, రవీందర్, మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు, మాజీ ఎంపిటిసి మమత మోహన్, బండారి రాము, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో కుటుంబంపై మరో కుటుంబం దాడి

**- 8 మందికి గాయాలు ఒకరికి తీవ్ర గాయాలు**



**మధిర జూలై 20 ప్రభాతవార్త :**

పాత మనస్పర్ధలతో ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు మరొక కుటుంబం పై విచక్షణ రహితంగా దాడి చేయడంతో 8 మంది గాయపడగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబర్పేట గ్రామంలో ఆదివారం జరిగిన ఈ సంఘటన సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన లకమాల చంద్రమోళి వెంకయ్య బాబు కుటుంబాల మధ్య భూ వివాదం ఏడాదిన్నర క్రితం తలెత్తింది. గ్రామంలోని కుల సంఘం పెద్దమనుషులు సమస్యను పరిష్కరించే దిశగా చేసిన చర్యలు తాత్కాలికంగా ఉపశమనం కలిగినా ఈ కుటుంబాల మధ్య మనస్పర్థలు కొనసాగుతూనే ఉన్నాయి. రెండు రోజుల క్రితం ఈ కుటుంబాల మధ్య ఘర్షణ నెలకొనగా, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం సమస్యను పరిష్కరించే క్రమంలో జరిగిన ఘర్షణ తో చంద్రమోళి కుటుంబానికి చెందినవారు కర్రలు ఇనుప రాడ్లతో దాడులకు పాల్పడడంతో కొచ్చర్ల దాసు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా మరో ఏడుగురికి శరీరంపై చేతులపై బలమైన గాయాలయ్యాయి. వీరందరిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం దాసును ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన తీరు గ్రామంలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించిందని గ్రామస్తులు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న పట్టణ సిఐ దోమల రమేష్ ఎస్సై కిషోర్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. గాయపడిన వారిలో కొచ్చర్ల దాసు కొచ్చర్ల శ్రీనివాసరావు అచ్చమ్మ రాదు అనంత రాములు అప్పారావు అరుణ్ కుమార్ జాన్లు స్వర్ణ ఉన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్**

**- ట్రాఫిక్ ఎస్ఐ నరేష్**






**కొత్తగూడెం క్రైం, జూలై 20 - ప్రభాతవార్త:**

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ అన్నారు. శని, ఆదివారాలు రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారితోపాటు వారి తల్లిదండ్రులు, సదరు వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓల్డ్ డిపో, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ ఏరియా, జాతీయ రహదారిపై వాహనాల తనిఖీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, డిఎస్పి రెహమాన్ సూచనలతో ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి అన్నారు. ట్రాఫిక్ నిబంధనను పాటించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని, మైనర్లు, డ్రైవింగ్ లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కావలసిన వాళ్ళు ట్రాఫిక్ సిబ్బందికి సంప్రదించాలని కోరారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయండి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**





**కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ఈనెల 22న ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య నిర్వహిస్తు న్న పర్యటనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అ ధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం కోరారు. ఉదయం 10 గంటలకు ఊట్కూరు గ్రా మంలో ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన, ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన ఎస్సీ కాలనీ లో సిసి రోడ్లు, సిసి డ్రైన్స్ కు శంకుస్థాపన, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కు శంకుస్థాపన చేస్తారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ము ఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఊట్కూర్ లోని కమ్యూనిటీ హాల్(ఫంక్షన్ హాల్) లో 10.30 గంటలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగు తుందని తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రె స్ నాయకులు, అనుబంధ సం ఘాల నాయకులు, మహిళా నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు, కార్యకర్త అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జూలై 23న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి: ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్


**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు ఎఐఎస్ఎప్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. భద్రాచలం పట్టణ కేంద్రంలోని శీనీ। జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర అధ్యక్షన జరిగిన సమావేశంలో.. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు తి।శీనీ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18,19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్ల బకాయిలో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైయిన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి ఏర్పడుతున్నది. కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే భవనాలు మరుగుదొడ్లు మూత్రశాలలో వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్టంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఈ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలను నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దందాను చేస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీనీ। టౌన్ నాయకులు దేవా నరేష్ తి।శీనీ మండల నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పట్ట పగలు చోరీ

**అశ్వాపురం, ప్రభాతవార్త 20 :**



మండలం లోని మల్లెలమడుగు గ్రామంలో ప్రైవేటు అధ్యాపకులుగా పనిచేసిన కొండా తిరంవతయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో పట్ట పగలు దొంగలు తలుపులు బద్దలు కొట్టి బీరువాలో వున్న 20 తులాల బంగారం మరియు నగదును అపహరించారు. వీటి విలువ సుమారు 20 లక్షల వరకు ఉంటుందని కుటుంబీకులు తెలియచేశారు. బాధితుల పిర్యాదు మేరకు అశ్వాపురం సీఐ జి. అశోక్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్...

**- వారి నుంచి మోటార్ సైకిల్ 632 గ్రాములు గంజాయిని మూడు సెల్ ఫోన్లు స్వాధీనం...**

**సత్తుపల్లి జూలై 20 ప్రభాతవార్త :**



జులాయిగా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసై డబ్బును సులువుగా సంపాదించాలని ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డ సంఘటన సత్తుపల్లిలో ఆదివారం జరిగింది. సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆదివారం పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన జుంజునూరు సింహాద్రి, సందీప్, ఇద్దరు చెడు వ్యసనాలకు బానిసై ఒరిస్సా రాష్ట్రం నుండి పూసలకుంట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దగ్గర నుంచి గంజాయిని కొనుగోలు చేసి వాటిని 100 గ్రాములు చిన్న ప్యాకెట్స్ గా చేసి ప్యాకెట్ వెయ్యి రూపాయలు చొప్పున పై ఇద్దరూ వ్యక్తులు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సా లకు తిరుగుతూ, మరికొంత డబ్బుతో గంజాయిని కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ గెడ్డంగులవైపువెళ్లి పోలీసులు శనివారం పెట్రోలింగ్ చేస్తుండగా అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తుల్లో పోలీసులను చూసి పారిపోతుండగా ముగ్గురును పట్టుకొని విచారించగా వారు గంజాయి అమ్ముతున్న విషయాలను చెప్పినట్లు సీఐ తెలిపారు. నేరస్తుల నుండి వశపరుచుకున్న 632 గ్రాముల గంజాయిని, ఒక మోటార్ సైకల్, మూడు సెల్ ఫోన్ లు, వెయ్యిరూపాయలు డబ్బులు వారి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. రేజర్ల గ్రామానికి చెందిన జుంజునూరి సింహాద్రి, సందీప్, గంజాయి కావలసిన వారిని ఎక్కడకైనా రమ్మని చెప్పి అమ్ముతూ వచ్చిన డబ్బులు తన జలసాలకు వాడుకొని కొన్ని డబ్బులు మిగిల్చుకొని వాటితో మళ్ళీ గంజాయి కొనుక్కొని తీసుకొని వచ్చి అమ్ముతూ ఉంటాడు. అదే విధముగా శనివారంకిష్టారం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇద్దరు మైనర్లు లు, జుంజునూరు సింహాద్రి, సందీప్, ని గంజాయి కావాలని అడుగగా, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ వద్దకు వస్తే ఇస్తానని చెప్పగా, అక్కడకు జుంజునూరు సింహాద్రి, సందీప్ వచ్చి ఉండగా, అతని దగ్గరకు ఆ నలుగురు వ్యక్తులు మోటార్ సైకల్ వేసుకొని వచ్చి తలో ఫ్యాక్కెట్ కొనుక్కొని, ఇద్దరు మైనర్లు ఒక్క పాక్కెట్ కు 1000/ రూపాయలు మాత్రమే ఇచ్చి, మిగిలిన 1000 రూపాయలు తరువాత ఇస్తాము అని చెప్పి డబ్బులు ఇచ్చినారు. దానికి ఎప్పుడు కొనేవారేగా అని సింహాద్రి, సందీప్, సరే అని, అక్కడ మిగిలిన ఇద్దరు డబ్బులు ఇచ్చేలోపు పోలీసు వారి వాహనం రాగా చూసి పారిపోయినారు. అక్కడ జుంజునూరి సింహాద్రి, సందీప్, ఇద్దరు మైనర్లు దొరకగా, వారి వద్ద నుండి పైన తెలిపిన గంజాయి మోటార్ సైకిల్ సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టుకి వారిని రిమాండ్ చేసినట్లు సీఐ శ్రీహరి తెలిపారు. ఈ పెట్రోలింగ్లో ఎస్సై జి అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :**

గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సీపీఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలలో పారదర్శకత ఉండాలన్నారు. అర్హులైన పేద ప్రజలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఇంకా పింఛన్లు మంజూరు కాలేదని వీరిపై ప్రత్యేక దృష్టి సారించి మంజూరు చేయించాలని కోరారు. గుండ్రాంపల్లి నుంచి వెల్లంకికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై, కంకర పైకి తేలిపోయిందని, దీని వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం కాలువపై నిర్మించిన కల్వర్టు వద్ద రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో కోల్పోయిన డ్రైనేజీని నిర్మించి, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా శాశ్వత పరిష్కారం చూపా లన్నారు. వెంటనే ఆయా పనులను ప్రారం భించి పూర్తిచేసేలా అధికారులను ఆదేశించాలని విన్న వించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి సీమ అంజయ్య, నాయకులు పానుగుళ్ల శివ, జిల్లా లింగస్వామి, బూస సాయికృష్ణ, బొడిగె లింగస్వామి, గోపగోని శేఖర్, సీమ వెంకటేశం, బుస్సు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సబ్జీమండీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల

**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :**



తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన బోనాల మహోత్సవాలు నగరంలో ఘనంగా కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం సబ్జీమండీ ప్రాంతంలోని ప్రసిద్ధ మహంకాళి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని కోరు కుంటున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం దేవతలను ప్రార్థించడం మన సంప్రదాయాల్లో భాగమని, ముఖ్యంగా తెలంగాణ ప్రజల జీవితాల్లో



బోనాల ఉత్సవాలు విశిష్టతను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ ్మ నరసింహ, తాళ్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, జులై 20, ప్రభాతవార్త :** గతంలో పేదలకు ఇళ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు కూడా తమ సర్కారే ఇస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, గుండ్రాంపల్లి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో ఆదివారం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా ఆ పార్టీ ఇవ్వలేదని, ఎంతోమంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. విడతల వారీగా ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని, సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. ప్రజాపాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే ఉచిత గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల అకౌంట్లలో జమ చేసి ప్రజాప్రభుత్వం చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే, మరింత అభివృద్ధి సాధిస్తామని తెలిపారు.



ఈకార్యక్రమాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ ్మనరసింహ, కంచర్ల వెంకట్ రెడ్డి, పోకల దేవదాసు, జనగాం రవీందర్ గౌడ్, బట్టు అయిలేష్, నమ్ముల విజయ్ కుమార్, బోయపల్లి వెంకన్న, నీలకంఠం లింగస్వామి, మేడి కృష్ణయ్య, సుర్కంటి వెంకట్ రెడ్డి, రేగులగడ్డ నర్సింహ, బొంతల అంజిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్, పాలకూరి వెంకన్న, వలిగొండ సత్యనారాయణ, దుబ్బ కుమారస్వామి, బండ గిరిజ అంజయ్య, అంతటి నర్సింహ గౌడ్, బత్తుల మల్లేష్, చెరుకు స్వామి, పంతంగి రంగారావు, ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, చీమల వీరేశం, ఎదుళ్ల అజిత్ రెడ్డి, దోర్నాల రామచంద్రం, గోలి గణేష్, బత్తుల శారద, వలిగొండ సోమయ్య, బాజ నర్సింహ, మామిడి నగేష్, గోపగోని నర్సింహ, బుస్సు శ్రీను, బుస్సు మధుసూదన్, దేశపాక మధు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి పాముకాటు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని గౌరవరం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న కంగాల నవ్యశ్రీ అనే విద్యార్థిని ఆశ్రమ పాఠశాలలో పాముకాటుకు గురైంది. వెంటనే స్పందించిన సిబ్బంది ఆ విద్యార్థినిని దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రుక్మాకర్‌రెడ్డి ఆ విద్యార్థినికి ప్రాథమిక చికిత్సలు అందించి మెరుగైన వైద్య చికిత్సల కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. 108 ద్వారా ఆ విద్యార్థిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా ... చికిత్సలు పొందుతున్న ఆ విద్యార్థిని ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిసింది.

# జమాత్ ఇ ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

## - మట్టి చేతుల్లో దేశ ప్రేమ హృదయాల్లో

**సారపాక, జూలై 21, ప్రభాతవార్త:**




బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక జమాత్ ఇ ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు . ముఖ్యఅతిథిగా ఐటిసి పి ఎస్ పి డి వైద్యాధికారిని అమృత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమాత్ ఇ ఇస్లామి హింద్ సభ్యులు మాట్లాడుతూ మట్టి, మొక్కలు చేతుల్లో దేశ ప్రేమ హృదయాల్లో భారత దేశంలోని ప్రతి బిడ్డ ఒక చెట్టు నాటాలి అనే ముఖ్య ఉద్దేశంతో జమాత్ ఇ ఇస్లామీ హింద్ పిల్లలతో సృజనాత్మకతకై ఒక పెద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. చిన్నారుల కోసం చిన్నారుల ద్వారా పెద్దల సంరక్షణలో నిర్వహించే ఈ కార్యక్రమం పిల్లలలో ఇస్లామిక్ విలువలతో పాటు దేశ ప్రేమ దేశ సేవ సామాజిక విలువలతో పాటు దేశ చైతన్యం, నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్ది వారి సంపూర్ణ సమగ్రాభివృద్ధికై తీర్చిదిద్దాలన్నారు . పిల్లల అభివృద్ధే లక్ష్యంగా జై హెచ్ ఒక మహత్తర మిషను "మట్టి చేతుల్లో.. దేశ ప్రేమ హృదయాల్లో "అనే నినాదం తో దేశవ్యాప్త ఉద్యమాన్ని జూన్ 25 నుంచి జూలై 25 వరకు ప్రారంభించింది. దీని లక్ష్యం : 10 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణా బాధ్యతను చిన్నారులకు అప్పగించడం. భారతదేశాన్ని ఆకుపచ్చగా ఆహ్లాదకరంగా మార్చడం, చెట్లను జాగ్రత్తగా చూసుకోవడం ప్రకృతి పట్ల ప్రేమ పర్యావరణ సేవ బాధ్యత బాల్యము నుండే వెలువడాలని ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశం అన్నారు . భూమిపై నిజమైన హీరోగా ఉండటానికి ఇది మనకు మంచి అవకాశం దీన్ని మనం ఎందుకు ప్రచారం చేస్తున్నామంటే? భూమి వేడెక్కుతోంది. చెట్లు నరకటం, అడవులు తగ్గడం, స్వచ్ఛమైన గాలి తగినంత లేవు. మనలాంటి పిల్లలు మన భవిష్యత్తుకు కూడా సహాయం చేయగలరని జై హెచ్ నమ్ముతుంది. ఈ ఉద్యమంలో మనం చేసే పనులు మన పాఠశాలల్లో తోపాటు ఇంటి దగ్గర కూడా ఒక చెట్టును నాటాలన్నారు . ఇంకా మొక్కలు చెట్ల ద్వారా మనకు కలిగే ప్రయోజనాలు పిల్లలకు వివరించారు. మనిషి ఈ ధరిత్రిపై అడుగు పెట్టకముందే ఆ దైవం ఈ ప్రపంచాన్ని ఎన్నో రకాల వృక్ష జాతులతో అలంకరించాడు. మరికాసేపట్లో ఈ ప్రపంచం అంతమైపోతుంది అని తెలిసినప్పటికీ మీ చేతిలో మొక్క ఉండే దానిని నాటండి అని అన్నారు. నీడవెచ్చే చెట్ల క్రింద మలమూత్రాలు చేయడాన్ని ప్రకర్ష ప్రవక్త(స) తీవ్రంగా ఖండిం చారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో జమాత్ ఇ ఇస్లామీ హింద్ మహిళా సభ్యులు రుబినా. మస్రత్ . రఫత్. వాసిఫా.పర్వీన్.రజియా బేగం. హాజీ బేగం. తస్లీమా భాను. సఫియా. కరిష్మా, జమాత్ ఇ ఇస్లామి హింద్ సారపాక సభ్యులు జహీర్ పాషా. షేక్ అబ్దుల్ సలీం. జహూర్ పాషా. సైదుద్దీన్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడపోటీల్లో రాణించాలి

**- రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక**

**- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం, జూలై 20 – ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యతో పాటు క్రీడా పోటీల్లో కూడా రాణించాలని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్,జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన సబ్ జూనియర్స్ బాలురు,బాలికల బాక్సింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్,సర్టిఫికెట్స్ బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ పోటీలను 15 విభాగాల్లో ఈ నెల 25,26,27వ తేదీల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్లు తెలిపారు. బాలుర విభాగం నుండి ఆర్.గణేష్, ఆర్.ఉదయ్, ఎస్.కె.అసిమ్ అలీ, జెస్విత్, వి.సాయి కిరణ్, కె.అరుణ్ కృష్ణ, డి.హేమంత్, కె.మధు, కె.సోహిత్ చంద్ర, బాలికల విభాగంలో ఏ.ప్రవళిక, ఎం.హనిత్య శ్రీ,లోక్షిత, స.శరణ్య, డి.సుప్రియ, కె.అమృత వర్షిణి, బి.కీర్తనలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షమీ ఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివ సుబ్రమణ్యం, కోచ్ జి.ఈశ్వర్, సహాయ కోచ్ బానోతు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాక్సింగ్ క్రీడాకారులకు ఏడు బంగారు పతకాలు

కొత్తగూడెం టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:



ప్రగతి మైదానం లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ సెలెక్షన్లలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ అసోసియేషన్ స్టూడెంట్స్ ఏడు బంగారు పతకాలు సాధించారు.. పత కాలు సాధించిన వారిలో ఆర్ గణేష్ ( 3335 కేజీల విభాగం), అర్షన్ అలీ (43 46 కేజీల విభాగం), కే జస్విత్ రావు (4649 కేజీల విభాగం ), సాయికిరణ్ (4952 కేజీల ), కె అరుణ్ కృష్ణ (5558 కేజీల విభాగం), మదన్ (6264 కేజీల విభాగం), కే సోహిత్ చంద్ర (70 ప్లస్ కేజీ విభాగంలో) బంగారు పతకాలు సాధించారు...ఈ క్రీడాకారులని భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోరం కనకయ్య(ఎమ్మెల్యే ఇల్లందు) సెక్రటరీ మట్టపర్తి రమేష్, కోచ్ ఆర్ శ్రీనివాస్ మరియు డివైఎస్ఓ పరందమ్మ రెడ్డి అభినందించారు. ఈ క్రీడాకారులందరూ ఈ నెల 25, 26, 27 తేదీల్లో షేక్ పేట్ లో జరిగే స్టేట్ బాక్సింగ్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులతో ఐఎన్టీయూసీ సమావేశం

రుద్రంపూర్, జూలై 20 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి సూచనతో ఐ ఎన్ టి యూ సి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై మాట్లాడుతూ... ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారి ఆదేశానుసారం ఐఎన్టియూసి బలోపేతంతో పాటు గౌరవ రెవెన్యూ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల కొత్తగూడెం పర్యటనలో ఇచ్చిన పిలుపుతో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేసి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని దానికి మీరందరూ కలిసి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని అభివృద్ధిలో జిల్లాను పరుగులు పెట్టిస్తున్న పొంగులేటి శీనన్న మనకు అండగా ఉంటాడని రాబోవు ఎలక్షన్లో దానికి మీరందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:





బూడిదగడ్డ బస్తీలో కొలువై ఉన్న మహంకాళి తల్లి బోనాల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని భక్తులందరికీ కొత్తగూడెం ప్రాంత ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు మంచి మేలు జరగాలని శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి,మరియు ఐ ఎన్ టి యు సి.సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి మరియు దేవాలయ కమిటీ చైర్మన్ ఈడుపుగంటి శ్రీనివాస్ రావు , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి , పెద్దలు బాల ప్రసాద్ పాసి, వాసు ,రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు సంపత్ రాము, నర్సింగ్ ప్రసాద్ పాసి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న కిన్నెరసాని లో జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్

కొత్తగూడెం టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యం లో ఈ నెల 24 వ తేది ఉదయం 8 గంటలకు తెలంగాణ మోడల్ స్పోర్ట్స్ స్కూలు గ్రౌండ్స్ , కిన్నెరసానిలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్షిప్ నిర్వహిస్తామని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహీధర్ తెలిపారు .ఈ ఎంపికల8,10 ,12 14 ,16 ,18 ,20 సంవత్సరాల లోపు బాలబాలికలకు మరియు పురుషుల ,స్త్రీలకు , 60 ,100 ,400 మీటర్ల పరుగుపందెం ,స్టాండింగ్ బ్రాడ్ జంపు ,లాంగ్ జంపు , జవెలిన్ ,ట్రైయాతలాన్ అంశాలలో పోటిలు ఉంటాయని .ఈ పోటిలలో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామని , ప్రతిభ చూపినవారిని ఆగష్టు 3వ తేదీ హన్మకొండలో జరుగు రాష్ట్ర జానియర్ మరియు సినియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ కు మరియు ఆగష్టు 7 వ తేదీ జనగామ లో జరగబోవు రాష్ట్ర సబ్ జానియర్ చంపియన్షిప్ పోటీలకు పంపుతామని, కావున జిల్లా లోని అథ్లెట్లు ఈ నెల 24 న ఉదయం 8గంటలకు కిన్నెరసానిలో అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ కు రిపోర్టు చేయలని వివరాలకు 8328616737 సంప్రదించాలి తెలిపారు .




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## చదువుతోనే సమాజమార్పు సాధ్యమవుతుంది

**- బామ్సెఫ్ తెలంగాణ ఇంచార్జి నల్లా శ్రీధర్**

కొత్తగూడెం టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:



చదువుతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందని, బామ్ సెఫ్ నేషనల్ క్యాడర్, తెలంగాణ ఇంచార్జ్ నల్ల శ్రీధర్ అన్నారు. ఆదివారం రామవరం లోని ఎస్సిబి నగర్ మోడర్న్ ఇక్రా స్కూల్లో జరిగిన బామ్ సెఫ్ క్యాడర్ క్యాంపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చరిత్ర లో ఏంజరిగింది, జరుగుతుంది, జరగబోతుంది అనే విషయాల పైన అవగాహనను పెంచుకోవాలన్నారు. చరిత్ర, సమాజం ఎడల మిడిమిడి జ్ఞానం చాలా నష్ట దాయకమని తెలిపారు. విద్య లేకపోతే, విజ్ఞానం లేకుండాపోతోంది, విజ్ఞానం లేకపోతే నైతికథ లేకుండా పోతుంది, నైతికత లేకపోతే ఐక్యత లేకుండా పోతుందన్నారు. భారతదేశ సామాజిక ఉద్యమకారులైన వారిని నిత్యం మన నం చేసుకోవాలన్నారు.బిర్సా ముండ ఆధ్వర్యంలో 17వ శతాబ్దంలోనే మాతృభూమి మాదేనంటూ, స్వాతంత్ర ఉద్యమం నడిపి విముక్తి కోసం పోరాటం చేసిన ఘనత మనకి ఉందన్నారు. కేరళలో నారాయణ గురు ప్రజలందరినీ గుడులకు అనుమతించాలని ఉద్యమించడమే కాకుండా, వందలాది గుడులను నిర్మించి విద్య నేర్పించారని తెలిపారు. 1902లోనే మొదటిసారి 50 రిజర్వేషన్లను అమలు చేసిన సాహు మహారాజ్ ఆదర్శనీయుడన్నారు. మద్రాస్ లో పెరియార్ ఇ.వి.రామసామి నేతృత్వంలోనే అందరికీ సమానత్వాన్ని అమలు చేశారన్నారు. రాష్ట్ర పిత జ్యోతిబా పూలే ఆధ్వర్యంలో 200 సంవత్సరాల క్రితమే బాలికలకు పాఠశాలలు నిర్మించి విద్యను అందించారని వెల్లడించారు.వీరందరికీ ఆదర్శమైన గౌతమ బుద్ధుడు మానవతా విలువలను, మనిషి జీవన విధానాన్ని, నైతిక విలువలను బోధించడమే కాకుండా, ప్రపంచ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడుగా పేరుగాంచి అభివృద్ధికర సమాజానికి బాటలు వేశారన్నారు. బుద్ధిజాన్ని ఎల్లలు దాటించిన సామ్రాట్ అశోక అడుగుజాడల్లో నడిచిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధున్నీ , రాష్ట్ర పిత పూలేని గురువులుగా ప్రకటించుకొని, ప్రపంచ విద్యావంతుడుగా పేరుగాంచి, అందరికీ సమానత్వాన్ని పంచే రాజ్యాంగాన్ని మనకి అందించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో రాజ్యాంగం ఉండాలని శ్రీధర్ అన్నారు. కాగా క్యాడర్ క్యాంపుకు ముందు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, మొక్కల ప్రేమికుడు చిరంజీవి ఆఫాన్, సంతోష్ కుమార్లు అతిథులకు మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం క్యాంప్ కు గుర్తుగా బాసిత్ నేతృత్వంలోసుగుణారావు, ఎస్ వెంకటేశ్వర్లు, గోనె శ్రీకాంత్, బాలశౌరి, మల్లెల రామనాథం, కొండ పెద్దన్న, శివ, నబీ సాహెబ్, పర్వీన్, వేంకటముత్యం, కృష్ణయ్య , ఛత్రునా యక్, ప్రసాద్ లు స్కూల్లో మొక్కలను నాటారు.



# శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి

పాల్వంచ టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:



పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో అమ్మవారిని శాఖాంబరిదేవిగా అలంకరించే కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని ఆదివారం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, దాతలు సమర్పించిన వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాఖాంబరిదేవి రూపంలో అలంకరించారు. అమ్మవారిని పూర్తిగా శాఖాంబరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారినే కాకుండా దేవాలయమును వివిధ రకాల కూరగాయలు, పండ్లతో, పూల మాలలతో చేసి అలంకరించడం వల్ల దేవాలయం శోభాయమానంగా కనిపించడం భక్తులు ఆహ్లాదం చెందారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. ఆదివారం సెలవుదినం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి అదే విధంగా భద్రాచలం వెళ్లే భక్తులు కూడా రావడం వల్ల దేవాలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో రజినికుమారి,



పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్‌బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, శనిగరపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్‌లు పర్యవేక్షించారు.



# విశ్వసనీయత కోల్పోతున్న ఏసీబీ శాఖ

**- తప్పుడు సమాచారంతో మున్సిపల్ కార్యాలయంలో సోదాలు**

**- ఉద్యోగుల సొంత డబ్బులు సీజ్ చేసిన అధికారులు**

**- వందల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయి**

**- రెవెన్యూ శాఖలో తనిఖీలు నిర్వహిస్తే 100 ఎకరాల ప్రభుత్వ భూమి తాలూకు నిజాలు బయటకు వస్తాయి**

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు**

పాల్వంచ టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో గల మున్సిపల్ కార్పొరేషన్ సబ్ డివిజన్ లో గత శుక్రవారం జరిగిన ఏసీబీ దాడి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంగా ఉందని తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కనకాల అనంత రాములు అభిప్రాయపడ్డారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, ఏసీబీ అధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తే ప్రభుత్వ భూములు, దేవాదాయ సంబంధించిన భూములు, పాల్వంచ పట్టణ పరిసర ప్రాంత చెరులకు సంబంధించిన అనేక అక్రమాలు వెలుగు చూస్తాయని తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న విషయం అనునిత్యం ఏదో ఒక దినపత్రికలో ప్రచురితం అవుతున్నా అటువైపు అధికారులు కన్నెత్తి చూడక పోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. భూకబ్జాలకు పాల్పడుతున్న వారిలో ప్రముఖంగా రాజకీయ నాయకులు, వాళ్ల అనుచర గణం, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఉన్నారని పేర్కొన్నారు. ఉదాహరణకు కొత్తగూడెం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుటుంబం, వారి అనుచరులు పాల్వంచ చుట్టుపక్కల వందలాది ఎకరాలు కబ్జా చేసిన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసినప్పటికీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. కొంతమంది తాము కబ్జా చేసిన ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, రిసార్టు, పెద్దపెద్ద ఫంక్షన్ హాల్స్ కడుతున్నా అవేమి అధికారుల కళ్ళకు కనపడట్లేదా వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని అధికారులను సూటిగా ప్రశ్నించారు.

**- వనమా హయాంలో పాల్వంచ మున్సిపాలిటీలో భారీ కుంభకోణం**

మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు హయాంలో పాల్వంచ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన చింతా శ్రీకాంత్ చేసిన అవినీతి కుంభకోణాలు గతంలో తాను వెలుగులోకి తీసుకొచ్చినప్పటికీ నేటికీ చర్యలు తీసుకున్నందుకు అధికారులు వెనకాడటం ఆశ్చర్యాన్ని గురిచేసిందన్నారు. గత ప్రభుత్వంలో కమిషనర్ శ్రీకాంత్ కుక్కలకు క్యాబెక్టమీ పేరుతో సుమారు 50 లక్షలు అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త సాకుతో కోటి 50 లక్షలు అవేకాక హరితహారం పేరుతో ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొట్టాడని వివరించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణకు సంబంధించిన సమాచారాన్ని నేను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని సమగ్ర విచారణ చేపట్టి పాల్వంచ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ ,దేవాలయ, ఫారెస్ట్, చెరువుల భూములకు సంబంధించిన రికార్డులు పరిశీలించి వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఏసీబీ అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు తమ ఉనికిని కాపాడుకోవడానికి తప్పుడు సమాచారంతో కార్పొరేషన్ సబ్ డివిజన్లో సోదాలు నిర్వహించి అధికారుల జేబుల్లో ఉన్న చిల్లరను జమ చేయడం సమంజసం కాదని తెలిపారు.

**- ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందా ..? లేక నిద్ర పోతుందా..?**

పాల్వంచ పట్టణంలో ప్రభుత్వ మరియు ఇరిగేషన్ సంబంధించిన భూముల్లో బహుళ అంతస్తుల బిల్డింగులు, రిసార్టు, మ్యారేజ్ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నా చర్యలు మాత్రం సున్నా. 444,817,727,999..ప్రభుత్వ సర్వే నంబర్లలో అక్రమ కట్టడాలు చేపడుతున్నా మరియు రాతి చెరువు,చింతలచెరువు, మేడికుంట చెరువుల కాలువలు అన్యాక్రాంతం అయిపోయినప్పటికీ పట్టించుకునే నాధుడు కరువు అయ్యాడని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ పాల్వంచలో జరుగుతున్న భూ కుంభకోణాలు, అవినీతిపరులైన అధికారులపై చర్యలు చేపట్టి ప్రజల మన్నలను పొందాలని కోరారు. ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాను వెల్లడించిన విషయాలు ఏసీబీ అధికారులు సుమోటోగా తీసుకున్న లేక తనను స్వయంగా వచ్చి ఫిర్యాదు చేయమన్న చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పాల్వంచ మండలంలో జరిగే భూ దందాలపై రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ మైనేని బాబు,సొసైటీ డైరెక్టర్లు జరబన సీతారాం బాబు,సుధాకర్, బత్తిన దుర్గారావు గౌడ్ నాయకులు రేగల్ల శ్రీను,చంద్ర రవి తదితరులు పాల్గొన్నారు.




# మతసామరస్యానికి ప్రతీకలే ముస్లిం పండుగలు....

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:



ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్, బక్రీద్, మొహర్రం, పండుగలు మతసామరస్యానికి ప్రతికలు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో గత పది రోజులుగా నిర్వహించిన ముస్లింల పండుగ కౌడిపీరీల మహోత్సవం ముగింపు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పాత పాల్వంచ జండాలబజార్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ పరోపకారంతో తోటి వారికి సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,కౌడిపీరీల ఉత్సవాల నిర్వాహకులు బాబుమీయ, అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గుమ్మ వలి, జాకీర్, హాఫీజ్, రహమత్ అలీ, యాసిన్ పాషా, మోలాలి, పిల్లల ఆదినారాయణ, యాదయ్య, జానీ, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఐక్యతకు కృషి చేస్తా

**- చంద్రుగొండ గ్రంధాల భవన నిర్మాణానికి కృషి చేస్తా**

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్నూరు కాపుల ఐక్యతకు మున్నూరు కాపు బిడ్డగా కృషి చేస్తానని, అదేవిధంగా చంద్రుగొండ మండల బిడ్డగా చంద్రుగొండలో గ్రంథాలయ భవన నిర్మాణానికి పూర్తిగా కృషి చేస్తా చేస్తనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ పసుపులేటి వీరబాబు హామీ ఇచ్చారు. మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాల చైర్మన్ ను ఘనంగా సన్మానించినరూ ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం , జిల్లా కో కన్వీనర్ లంక నరసింహారావు, మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య, ప్రధాన కార్యదర్శి వెలగల మధు, అంచ కృష్ణ, కూసాల లక్ష్మీపతి,పులి సత్యం, శెట్టిపల్లి కృష్ణయ్య, యాసం కాశీ విశ్వనాధ్, రామ్ శెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీనివాసరావు, సుంకర రామారావు, భోగి కృష్ణ, అంచ యాకయ్య, గాదె రామకృష్ణ, రామారావు, రంగిశెట్టి నరేష్, పసుపులేటి రాము, గోరంట్ల శ్రీను, కొండారపు నరేష్, చల్ల మల్లయ్య, ఆదిమల్ల రమేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసిరెడ్డి మురళి

చుంచుపల్లి, జూలై 20 – ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసి రెడ్డి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన చుంచుపల్లి మండల మహాసభ సందర్భంగా ఈ ఎన్నిక చోటుచేసుకుంది. ఆయనతోపాటు సంయుక్త కార్యదర్శిగా గనిగాళ్ల వీరస్వామి, సహాయ కార్యదర్శిగా పొలమూరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడంతోపాటు నెలకొన్న సమస్యలను జిల్లా పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు ఇవ్వాలి..

.. ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ..




**నల్లగొండ, ప్రభాతవార్త జూలై 20 :** రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ కార్డులను వెంటనే అందించాలని ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ (ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయం) లో ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (బి ఓ సి ఐ ఎఫ్ టి యు అనుబంధం) నలగొండ పట్టణ ముఖ్యుల సమావేశం తాలూకా ఎంకన్న అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులు భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని, వారికి సంక్షేమ బోర్డు ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన పథకాలను కనీసం లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించి వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరారు. సాధారణ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు 10 లక్షల వరకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని తెలిపారు. వారికి హెల్త్ కార్డులు, పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ప్రభుత్వమే 150 రోజుల వరకు రోజువారి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ..నల్గొండ పట్టణ కమిటీని ఎన్నుకు న్నారు. పట్టణ అధ్యక్షు లుగా: బుట్టి సైదులు, ఉపాధ్యక్షులుగా వల్కి శంకర్, ప్రధాన కార్య దర్శిగా తాలూకా వెంకన్న, సహాయ కార్యదర్శిగా గోలి మల్లేష్, కోశాధికారిగా మందడి శేఖర్ రెడ్డి, సభ్యులుగా తీగల ఆంజనేయులు, పోత పాక మధు, కుమార్, కొత్తపల్లి గణేష్, కత్తుల దొరబాబులను ఎన్నుకున్నారు.




## భవిష్యత్తులో ప్రశ్నించే గొంతుకను అర్బన్ నక్సల్ పేరుతో హతమార్చే కుట్ర

- యువతను ప్రజా ఉద్యమాలవైపు ఆకర్షించాలి
- బలమైన నిర్మాణమే లక్ష్యంగా భవిష్యత్ కార్యచరణ
- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్ర ధర్మాన్ని పాటించాలి
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

మధిర జూలై 20 ప్రభాతవార్త:




దేశంలో ప్రశ్నించే గొంతుకను అణచివేసే దిశగా బిజెపి నేతృత్వంలో జరుగుతున్న కుట్ర భవిష్యత్తులో అర్బన్ నక్సల్స్ పేరుతో కమ్యూనిస్టులను హతమార్చే ప్రమాదం ఉన్నదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగా హేమంతరావు అన్నారు. మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కళ్యాణమండపంలో జరుగుతున్న సిపిఐ 23వ జిల్లా మహాసభల రెండవ రోజు జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు వర్గ తారతమ్యం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందని పోరాటాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం తన పాలన విధానాలతో నిరంకుశత్వానికి తెరతీస్తున్నదని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరువేత పేరుతో అమాయకులైన ఆదివాసులను గిరిజనులను మట్టు పెడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. భవిష్యత్తులో అర్బన్ నక్సల్స్ పేరుతో కమ్యూనిస్టులను ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని హతమార్చే ప్రమాదం ఉందదని హెచ్చరించారు మైనార్టీలే టార్గెట్గా బిజెపి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నదని ఎన్నికల కమిషన్ను జేబు సంస్థగా మార్చుకొని విపక్ష ఓటర్లను తొలగించే పనిలో ఉన్నదన్నారు. ప్రజాస్వామ్య దేశం గా ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే దిశగా ఎన్నికల వ్యవస్థకు ముక్కు తెచ్చే ప్రయత్నంలో బిజెపి ప్రభుత్వం ఉన్నదని అన్నారు. మీడియా రంగాన్ని నియంత్రిస్తూ సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలతో దేశంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి రాకుండా ప్రయత్నిస్తున్నదని తీవ్ర ఆక్షేపణ చేశారు. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న యువత నిరుత్సాహంతో ఉన్నదని దేశ భవిష్యత్తుకు భావితరాల అభ్యున్నతికి యువత ప్రజా ఉద్యమాల వైపు రావలసిన అవసరం ఉన్నదని భాగం అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాల్లో తాత్సారం కనిపిస్తున్నదని దీనిని నిలువరించి ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రభుత్వం ఏర్పదేందుకు సిపిఐ పార్టీ మిత్రపక్షంగా చేసిన కృషిని గుర్తుంచుకొని స్థానిక సంస్థల్లో మిత్ర ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం అత్యంత ఆవశకమని దానిపై దృష్టి సారించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలానికి అనుగుణంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొందే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని పార్టీ నిర్మాణం విస్తృత పోరాటాల లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని హేమంతరావు సూచించారు. జమ్ముల జితేందర్ రెడ్డి అజ్మీర రామ్మూర్తి మందడపు రాణి దొండపాటి రమేష్ వెంగళ ఆనందరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా దండి సురేష్ మహమ్మద్ మోలానా ఎర్రబాబు ఎస్కే జానీ మియా ఏపూరి లతా దేవి కొండపర్తి గోవిందరావు సిద్దినేని కర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతరం సాహిత్యంలో రాణించాలి

డా. నందిని సిధారెడ్డి




**నల్గొండ టౌన్ జులై 20, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలో ని యుటిఎఫ్ భవన్ లో తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో సాహిత్య మేళ నిర్వహించబడింది. ఉదయం 10 గంటలకు యువ కవి సమ్మేళనం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ4 జిల్లా వ్యాప్తంగా డిగ్రీ /పీజీ విద్యార్థులు (30) కవులు సభలో కవితా పఠనం చేశారు. మధ్యాహ్నం సెషన్ లో సాహిత్య సదస్సు జరిగింది. తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుదాల గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో కవి రచయిత తెలంగాణ సాహితి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.మహమ్మద్ హసేన రాసిన కవితా సంపుటి ఖీనువ్వే ఒక సమూహం ను డా.నందిని సిధారెడ్డి ఖీ డా.ఏనుగు నరసింహారెడ్డి గార్లు ఆవిష్క రించారు. అనంతరం ఈ సదస్సులో " వర్తమాన పరిస్థితులు రచయితల స్పందన" అనే అంశంపై వక్తగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. సమాజాన్ని అధ్యయనం చేయకుండా కవిత్వం రాయడం వల్ల సరైన కవిత్వం రాదని కాబట్టి యువకులు సమాజంలోని అనేక విషయాలపై దృష్టి సాధించాలని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకొని సమాజాన్ని సంస్కరించడానికి తమ వంతు కర్తవ్యం నిర్వహించాలని అన్నారు.మరో అంశం " శ్రీశ్రీ మహాప్రస్థానం పుస్తక పరిచయం " పై కవి రచయిత మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.ఏనుగు .. నరసింహ రెడ్డి.. మాట్లాడుతూ.. మహాప్రస్థానం పుస్తక పరిచయంపై మాట్లాడుతూ.. మహాప్రస్థానం యువకులకు లాంగ్ మార్చ్ లాంటిదని, కుల మత ఎల్లలు దాటి శ్రామిక జన సమూహంగా భారీ ఉద్యమించినప్పుడే నవ సమాజం వస్తున్నదని అదే శ్రీ శ్రీ కలని ఆ కలని ఆశయాన్ని అక్షయకరించి జలపాతం లాంటి ధ్వనితో గేయాలు రాసి ప్రజల చేతికి ఆయుధంగా అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మట్టి కవి డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ.. ఈ సభకి ఎక్కువగా యువకులు రావడం వల్ల ఇలా ఎందుకు రాయాలి ఎలా రాయాలి ఈ వస్తువుని ఎలా తీసుకోవాలి తెలియజేస్తూ తెలియజేశారు. డా.వగడాల నాగేందర్ మాటా ్లడుతూ.. యవ్వనంలో యువకులు ప్రథమంగా రాసేది ప్రేమ కవిత్వమేనని ఆ తర్వాత అది సామాజిక విలువల వైపు తీసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.నర్రా ప్రవీణ్ రెడ్డి, బాల సాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, పేరుమాళ్ల ఆనంద్, ఏభూషి నరసింహ, భైరెడ్డి కృష్ణా రెడ్డి, యోగా గురువు మాదగాని శంకరయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, యన్. బీమార్జున్ రెడ్డి ,సృజన సాహితి ప్రధాన కార్యదర్శి డా.సాగర్ల సత్తయ్య,తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు గోపి కృష్ణ, కార్యదర్శులు పుప్పాల మట్టయ్య, బందారు శంకర్, టి. ఉప్పలయ్య, పగిడిపాటి నరసింహ, గేర నరసింహ,ఆందోజు నాగభూషణం, దాసరి ప్రభాకర్, దాసరి శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం యువకవులను ముఖ్య అతిథులు జ్ఞాపిక, మహాప్రస్థానం పుస్తకాన్ని బహుకరించి సత్క రించారు. అనంతరం సాహితి సదస్సులో ప్రముఖ సామాజిక సేవకులు డా. అదంకి కృష్ణమాచార్యులు గార్లను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. యువ కవి సమ్మేళనంలో కవితా పఠనం సందర్భంగా ఉత్తమ కవితలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ నగదు బహుమతులను అందజేసి సత్కరించారు.

## ఆశాడంలో ప్రకృతి వైద్యం గా గోరింటాకు

హుజూర్‌నగర్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త

మహిళలకు ప్రకృతి వైద్యంలా గోరింటాకు పనిచేస్తుందని హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో మహిళలు ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో పాల్గొన్న మహిళలకు గోరింటాకు ప్రాముఖ్యత ను వివరించారు. అనాది కాలం నుండి మన సంస్కృతిలో గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయం గా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మహిళలు మంత్రి ప్రగడ లక్ష్మమ్మ, సురభి మంగమ్మ, యరగాని లక్ష్మీ ్మ,యరగాని వెంకమ్మ, బాలబోయిన నాగమణి, మాదుగుల పద్మ, యరగాని రమణ, మాదుగుల నాగలక్ష్మి ్మ, యరగాని ఉషా, మాదుగుల పద్మ తదితరులు



## టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయానికి వడి బియ్యం కార్యక్రమం

ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20



ఓం నమశ్శివాయ శ్రీ మాతే నమః సహస్రదుర్గ మన అమ్మ మనసారే మనసారా ధర్మో రక్షి త రక్షి తః వనిత శక్తి ఈరోజు ఉదయం అలువాల సాంబయ్య ధనమ్మ వారి ఇంటి నుండి ఒడిబియ్యం టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయం కి వడి బియ్యం తీసుకువెళ్లడం జరిగింది. చీర సారె ఒడి బియ్యం పసుపు కుంకుమ అమ్మవారికి సమర్పించడం జరిగింది ముఖ్యఅతిథిగా కనుక దుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ. అధ్యక్షురాలు రావిరాల కవిత, కార్యదర్శి చల్లరామ, కోశాధికారి మాదుదుడ్ల వెంకటలక్ష్మి ్మ, మిరియాల రజిత, సూదిని విజయ, బోనాల లక్ష్మి ్మ, ఎర్ర రూప్సీ, బొబ్బిలి సరిత, కొండ సుజాత, మిరియాల ప్రభ, కరంకోటి రమ, సూదిని మాలతి, కొండ పద్మ ,పానుగోటి లక్ష్మి ్మ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు తదుపరి తీర్థ

# వ్యాపార ముసుగులో అమ్మాయిలకు ప్రేమ వల...

**- అద్దెకు దిగి అమ్మాయికి వలవేసిన ఘనుడు**


**- ఒకరి తర్వాత ఒకరిని ప్రేమ పేరుతో మోసం**

**- అమ్మాయి వద్ద నుంచి భారీగా నగదు స్వాహా**

**- విచారణ చేపట్టిన ఎస్‌బీ, పోలీసులు..?**

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

"ఇక్కడి వారికి కొత్తరకం వస్తువులను పరిచేయడానికి, తమ వద్ద మంచి ఐటమ్స్ దొరుకుతాయని చెప్తూ ఒకటి కాదు రెండు కాదు ఎన్నో రకాల వ్యాపారాలు చేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారస్తులు వచ్చి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తమ వ్యాపారాలను చేస్తూ విస్తరిస్తుంటారు. అయితే కొంతమంది వ్యాపారుల వద్ద సహాయకులుగా పనిచేసేందుకు వచ్చే యువకులు మాత్రం ప్రేమపేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసే పనిలో పడ్డారని చెప్పక తప్పడం లేదు. వారి మాయమాటలతో యువతులను బురిడీ కొట్టించి బాగా డబ్బున్న వాళ్లమని నమ్మబలికించి... తాము పనిచేసే షాపులకు తామే యజమానులమని మరీ నమ్మించి.. తమ వ్యాపారాలు ఇక్కడే కాదు తమ సొంత ఊళ్లలో కూడా ఎక్కువగానే ఉన్నాయని చెప్తూ... ఇలా అన్ని రకాలుగా అస్త్రాలు సంధిస్తూ.. ప్రేమ పేరుతో నయవంచనకు పాల్పడుతున్నారు., వారి వద్ద నుంచి అందినకాడికి డబ్బులు దోచుకొని తర్వాత చేతులెత్తేస్తున్నారని తాజా సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. దీనిపై ఇప్పుడు



కొత్తగూడెం, పాల్వంచలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఎక్కడ చూసినా ఈ విషయాలపై చర్చ కొనసాగుతోంది.

**- అద్దెకుదిగి అమ్మాయికి వల వేసిన ఘనుడు..**

దూర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ ఉన్న తమ ఊరి వాళ్ల షాపుల్లో పనిచేసేందుకు వచ్చే యువకులు అద్దెకు దిగి ఆ ఏరియాల్లో ఉండే అమ్మాయిలకు వల వేస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. వచ్చిరాని భాష... తెలుగు అర్థం చేసుకుంటారు.. కానీ వారి భాషలోనే సమాధానం ఇవ్వడం, రిచ్‌లుక్ కనపడేలా మెయింటినెన్స్ ఉండటం, తామే ఓనర్లు అన్నట్లుగా ప్రవర్తించడంతో అమ్మాయిలు ఆకర్షితులై ఈజీగా మోసపోతున్నారని చెప్పక తప్పడం లేదు. ఇటీవల ఓ వ్యాపారి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న యువతిని ప్రేమ ప్రేరుతో మోసం చేసి ఆమె వద్ద నుంచి రూ.1.40 కోట్లు దోచుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సంఘటనలో కూడా సదరు వ్యక్తి తాను ఇంకా పెళ్లి చేసుకోలేదని, తమకు చాలా వ్యాపారాలు ఉన్నాయని, నీకు ఏ కష్టం రానీయకుండా చూసుకుంటానని నమ్మ బలికించి సదరు యువతి వద్ద నుంచి కోట్ల రూపాయలు దండుకొని పెళ్లికి నిరాకరించాడు. దీంతో ఆ యువతి, కుటుంబ సభ్యులు పంచాయతీ పెట్టించి ఆ డబ్బులు రికవరీ చేసే ప్రయత్నంలో పడ్డారు. పెద్దల సమక్షంలో మాట ఇచ్చి ఇప్పుడు డబ్బులు ఇవ్వకుండా సదరు యువకుడు తప్పించుకొని తిరుగుతుండటంతో డబ్బులు పాయే.. పరువు కూడా పాయే.. అంటూ సదరు యువతి ఆవేదన చెందుతోంది. ఈ సంఘటన గురించి తెలిసిన వారంతా ఇప్పుడు జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. ఎందుకంటే ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడి వ్యాపారం చేసుకోవడానికి వచ్చి అందరితో మంచిగా ఉండి తమ వ్యాపారాలు విస్తరించుకుంటున్న తరుణంలో వారి వద్ద పనిచేసేందుకు వచ్చే యువకులు చేసే పనులతో మంచిగా వ్యాపారం చేసుకునే వారు పేరు కూడా బద్నాం అవుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**- ఒకరి తర్వాత ఒకరిని ప్రేమ పేరుతో మోసం**

పలు మార్వాడీ దుకాణాల్లో పనిచేసేందుకు వచ్చే యువకులంతా ప్రేమ పేరుతో ఒకరి తర్వాత ఒకరిని ప్రేమ పేరుతో మోసం చేస్తూ అమ్మాయిల వద్ద నుంచి డబ్బులు దండుకొని పలయానం చిత్తగిస్తున్నట్లు కొత్తగూడెంలో ప్రస్తుతం జోరుగా చర్చ జరుగుతోంది. ఇటీవల జరిగిన సంఘటనను వార్తా దినపత్రిక 'ప్రేమ ఖరీదు రూ.1.40 కోట్లు' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించి వెలుగులోకి తేవడంతో ఈ విషయం గురించి తెలిసిన వారంతా జోరుగా చర్చించుకుంటున్నారు. అమ్మో ఇలాంటి మోసాలు కూడా జరుగుతున్నాయా, ఇలాంటి వారు కూడా ఉన్నారా జర భద్రం అంటూ ఒకరికొకరు చెప్పుకుంటున్నారు. అయితే సోషల్ మీడియాలో కూడా ఇదే విషయం ఇప్పుడు వైరల్ అవుతోంది. నెటిజన్లు అందరూ దీనిపై చర్చించుకుంటున్నారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో చాలా వరకు వ్యాపారాలన్నీ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారివే ఉండటం, స్థానిక వ్యాపారులు వీరి దూకుడును తట్టుకోలేక కుదేలవుతున్నారని చెప్పక తప్పడం లేదు. అయితే వార్తా పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అధికారులు ఈ విషయంపై ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అసలు ఎవరు ఆ వ్యాపారి యువతిని మోసం చేసింది, ఆమె వద్ద నుంచి రూ.1.40 కోట్లు వసూలు చేసింది ఎవరు అనే కోణంలో విచారణ చేపట్టి సదరు యువతికి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు యువతికి న్యాయం జరిగేలా చూడాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

# "గాయత్రి" డబ్బులతో విందులు..




**- హుక్కా మత్తులో చిందులు..**

**- రైతన్నల రక్తాన్ని పీల్చేస్తున్న సిబ్బంది..**

**- పరాకాష్ఠకు ప్రైవేట్ బ్యాంక్ వ్యవహారం..**

ఇల్లందు టౌన్, జూలై 20, ప్రభాతవార్త:

పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ బ్యాంకు అరాచకాలు పరాకాష్టకు చేరాయి.. వినియోగదారుల డబ్బుతో జల్సాలు చేస్తున్నారు.. ఆ బ్యాంకు సిబ్బంది, రైతుల నుంచి వసూలు చేసిన లక్షల రూపాయలతో విందులు, చిందులు తొక్కుతు హుక్కా మత్తులో తూగుతున్న వైనం ప్రజాగ్రహాన్ని రగిలిస్తోంది."గాయత్రి"కి బాగానే గిట్టుబాటు అయ్యిందా? అంటూ సామాన్య ప్రజలు సైతం నివ్వెరపోతున్నారు. ఇది కేవలం ఒక ప్రైవేటు బ్యాంకు సమస్య మాత్రమే కాదు. బ్యాంకింగ్ వ్యవస్థకు పట్టిన చీడ. అది రైతుల జీవితాలతో ఆడుకుంటున్న వైనం.

**రైతన్నల కన్నీళ్లపై కార్పొరేట్ విందులు..**

ఇల్లందులో దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, పంటలకు గిట్టుబాటు ధరలు లేవని నిత్యం చర్చ జరుగుతుంటుంది. ఇలాంటి తరుణంలో, రైతన్నల కష్టార్జితాన్ని కొందరు బ్యాంకు సిబ్బంది తమ వ్యక్తిగత విలాసాలకు వాడుకుంటున్నారని బయటపడిన ఈ వార్త అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఇల్లందులో వెలుగు చూసిన ఈ ఘటన, వ్యవస్థలో ఎంతటి లోపాలు ఉన్నాయో స్పష్టం చేస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోయి, పొట్ట నింపుకోవడం కూడా కష్టంగా ఉన్న రైతుల నుంచి వివిధ రకాల ఛార్జీలు, కమీషన్ల పేరుతో డబ్బులు గుంజి, ఆ సొమ్ముతో పబ్బులు, నైట్‌క్లబ్‌లలో ఎంజాయ్ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. హుక్కా సెంటర్లలో మత్తులో తూగుతూ, విలువైన రైతుల సొమ్మును గాలిలో కాల్చేస్తున్న సిబ్బంది తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

**రైతుల బ్యాంకా.. విలాసాల కేంద్రమా..**

సాధారణంగా బ్యాంకులు ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తాయి. వారి ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకతను పాటిస్తాయి. కానీ, ఇల్లందులోని ఓ ప్రైవేటు బ్యాంకు సిబ్బంది వ్యవహారం దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. రైతులు తమ కష్టానికి తగ్గ ప్రతిఫలం కోసం బ్యాంకులను ఆశ్రయిస్తే, అక్కడి సిబ్బందే వారిని మోసం చేయడంతో ఇది రైతుల బ్యాంకేనా.. విలాసాల కేంద్రమా.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బ్యాంకు సిబ్బంది వసూలు చేసిన సొమ్ముతో ఖరీదైన విందులు ఏర్పాటు చేసుకోవడం, కార్లు, బైక్‌లు కొనుగోలు చేయడం, విదేశీ పర్యటనలు చేయడం వంటివి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్వాకం వెనుక బ్యాంకు ఉన్నతాధికారుల పాత్ర ఉందా, లేదా అనేది తేలాల్సి ఉంది.

**బ్యాంకు వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారు..**

కొన్ని ప్రైవేట్ బ్యాంకు యాజమాన్యాలు నేరుగా బ్యాంకు వ్యవస్థకే తూర్పు పొడుస్తున్నడంతో రైతులు, వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొంతమంది రైతులు భూమి తనకు పెట్టి డబ్బుల కోసం వెళ్లి మోసపోతుండగా మరి కొంతమంది వినియోగదారులు ఆయా బ్యాంకుల్లో డబ్బులు దాచుకొని మోసపోతున్నారు. సోదరులకు తెలియకుండానే ఖాతాల నుండి డబ్బులు మాయమవుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. అయితే ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నాయి. కానీ, క్షేత్రస్థాయిలో ఇలాంటి అవినీతి, అక్రమాలు జరుగుతుండగా రైతులు మరింత అప్పుల ఊబిలోకి నెట్టు వేయబడుతున్నారు. బ్యాంకులు ప్రజల నమ్మకంతో నడిచే సంస్థలు. నిత్యం జరుగుతున్న ఇటువంటి ఘటనలు వలన బ్యాంకులపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతున్నది. బ్యాంకుల తీరు వలన దీర్ఘకాలంలో దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా పెను ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రైతులకు బ్యాంకింగ్ సేవలు అందకపోయినా, వారు బ్యాంకులను నమ్మకపోయినా, అది దేశ ఆర్థిక వ్యవస్థకే నష్టం. ఇల్లందులో జరుగుతున్న ఘటనలు బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న లోపాలను ఎత్తి చూపుతున్నాయి.



**కఠిన చర్యలు తీసుకోవాలి..**

ఇల్లందులో బయటపడిన ఈ అరాచకాలపై తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తక్షణమే స్పందించాలనీ, బాధ్యులైన బ్యాంకు సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా రైతుల నుంచి అక్రమంగా వసూలు చేసిన ప్రతి పైసాను వారికి తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి. లేకపోతే రైతన్నల కన్నీళ్లు ప్రభుత్వాలకు, బ్యాంకులకు శాపంగా మారతాయ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# సర్వజ్ఞలో మాక్ పోలింగ్



**ఖమ్మం విద్యా విభాగం జూలై 20, ప్రభాతవార్త:**

ఖమ్మం వీడియోస్ కాలనీ లోని సర్వజ్ఞ పాఠశాల లో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించారు. తొలుత ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడం, నామినేషన్లు వేయడం, గుర్తులు కేటాయించడం, ప్రచారం చేయడం, ఓట్లు వేయడం, ఓట్లు లెక్కింపు, గెలుపొందినవారు విజయోత్సవం చేయడం వరుసగా ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి నాయకులకు స్కూల్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, హౌస్ కెప్టెన్లు తదితరులు వారి బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. కొత్తగా ఎన్నికైన నాయకులు పాఠశాల పతాకాన్ని, బ్యాడ్జ్‌లను ధరించి, తమ విధులను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం పాఠశాల డైరెక్టర్లు ఆర్. వి. నాగేంద్ర కుమార్, నీలిమ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడానికి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి, స్ఫూర్తినివ్వడం, ప్రజాస్వామ్య అవగాహన కల్పించడం కోసమే ఈ మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఉద్యోగులకు సరైన గుర్తింపు ఇవ్వాలి: ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం జూలై 20, ప్రభాతవార్త:**

మున్నూరు కాపు ఉద్యోగులకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత సంఘం 3వ వార్షికోత్సవ సమావేశం ఆదివారం జరిగింది.సమావేశానికి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కానీ,రెవిన్యూ కానీ ఏ డిపార్ట్మెంట్ అయినా మున్నూరు కాపు లకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని అన్నారు. గతంలో జిల్లాలో రెవిన్యూలో కలెక్టర్లుగా, పోలీసు శాఖలో ఎస్పీలుగా, విద్యా శాఖలో డిఈఓలుగా పనిచేసి వారి సేవలు అందించి రాణించారన్నారు. ప్రస్తుతం ప్రాధాన్యత గల పదవుల్లో వారు ఉండకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. గతంకంటే ప్రస్తుతం ఈ వివక్ష ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రతీ ఒక్క కులస్తుడు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం




మున్నూరు కాపు కులస్థుల లకు సముచిత స్థానం కల్పించేలా సరైన పోస్టింగ్ లు ఇవ్వాలని,లేని యెడల భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు, సెక్రటరీకర్నాటి సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం శ్యామ్ బాబు, ట్రెజరర్ దేవిసెట్టి వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రధాన సలహాదారుకనకం జనార్ధన్ సభ్యులు, అచ్యుత్, రాజోలు శ్రీశైలం, నిమ్మల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## ఐలయ్యకు భారత్ భూషణ్ జాతీయ పురస్కారం

**ఖమ్మం కల్చరల్ జూలై 20 ప్రభాతవార్త :**

ఖమ్మం కు చెందిన ఉపాధ్యాయుడు ,కవి రచయిత పంజాల ఐలయ్యకు జాతీయస్థాయి భారత్ విభూషణ్ 2025 పురస్కారాన్ని అందించారు. ఆదివారం కరీంనగర్ ఫిలిం భవనంలో శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథి వైరాగ్యం ప్రభాకర్ రావు, డాక్టర్ గీతారెడ్డి, ప్రముఖ రచయిత గోపాల్ రావు డాక్టర్ దూడపాక శ్రీధర్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. అవార్డుతో పాటు బంగారు పతకం




ప్రశంస పత్రం లతో ఘనంగా సత్కరించారు. ఐలయ్యకు భారత్ విభూషణ్ పురస్కారం లభించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందించారు.

## నాగరిక్ వికాస్ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోండి

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 20 ప్రభాతవార్త :**

ఖమ్మంలోని అజీజ్ గలీ లో గల నాగరిక వికాస్ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్.వి.కె స్టేట్ ఆపరేషన్ మేనేజర్ మహమ్మద్ జునేద్ పిలుపునిచ్చారు. యూనిట్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని తగు సూచనలు ఇచ్చారు. నాగరిక వికాస కేంద్రలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అనేక సేవలు ఉచితంగా ఆన్లైన్ చేయబడతాయన్నారు. అయితే ఈ సమాచారాన్ని ప్రజల్లో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్.వి.కె యూనిట్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ.. ఎన్.వికే లో అనేక రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు కులమతాలకతీతంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, ఆధార్ కార్డ్ కరెక్షన్స్, ఓటర్ ఐడి, పాన్ కార్డ్ ,విద్యార్థుల




స్కాలర్షిప్స్ , ఆయుష్మాన్ భారత్ కార్డ్, తదితర సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.కె మేనేజింగ్ కమిటీ సభ్యులు అబ్దుల్ మలిక్, మహమ్మద్ యాకుబ్ పాషా, అబ్దుల్ సలాం, కోఆర్డినేటర్ ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.




## అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులకు చట్ట ప్రకారం చర్యలు

**- జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**

**ఖమ్మం, జూలై 19, ప్రభాతవార్త:**





అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఖమ్మం అటవీ డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్లగూడెం సెక్షన్, ఊట్కూరు నార్త్ బీట్ చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోని 50 హెక్టార్లకు పైగా అటవీ భూమిలో 202021 సంవత్సరంలో అటవీ శాఖచే 59.54 లక్షల వ్యయంతో మొక్కలు నాటించడం జరిగిందని అటవీ అధికారి అన్నారు. ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి ప్రదేశంలో ఏపుగా పెరిగిన 33848 చెట్లను ధ్వంసం చేసి, 45.30 లక్షల రూపాయల మేర అటవీశాఖ కు నష్టం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై 202225 లో 40 మందికి పైగా నిందితులపై 8 పిఓఆర్ కేసులు బుక్ చేయడం జరిగినట్లు తెలిపారు.ఈ నెల 16న అటవీ ఆక్రమణల నిరోధానికి తాళ్లగూడెం మహిళా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి డి. శిల్ప, బీఆర్. పురం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు డి. చక్రవర్తి లు చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లగా ఆక్రమణదారులు కారం పొడి కళ్ళలో చల్లుతూ, రాళ్లు రువ్వుతూ, దూషణలు చేస్తూ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి ఘటనలో పాల్గొని, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడి చేసిన 16 మంది నిందితులపై ఎఫ్ఐఆర్ నెం. 195/2025 ని నమోదు చేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. దీనితో పాటు 2775 మొక్కల ధ్వంసం, రూ. 3,91,275 ల నష్టం కలిగినందున అటవీ నేరం క్రింద పిఓఆర్ 107/2020, తేది. 17.7.2025 ను అటవీ శాఖచే నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ అధికారులు, ఆ రోజు సిబ్బంది పై దాడి జరగగా, కొన్ని పత్రికలలో గిరిజనులపై అటవీ అధికారులు దాడి చేసినట్లు ప్రచురించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి అన్నారు. దాడికి గురయ్యిన అధికారి డి. చక్రవర్తి గిరిజన కమ్యూనిటీకి చెందినవారన్నారు. గిరిజనులపై అటవీ శాఖ దాడి చేసిందనే ఇలాంటి నకిలీ వార్తలను సహించేది లేదని జిల్లా అటవీ అధికారి అన్నారు. ఘటనలో పాల్గొన్న వారిలో మహిళలు కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు, గిరిజనేతరులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు.అడవులు పర్యావరణ సమతుల్యత కాపాడతాయని, మానవాళికి ఎన్నో విధాలుగా అడవులు ఉపయోగపడతాయని, భూముల ఆక్రమణ చేయడం, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడి చేయరాదని, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అటవీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు 20శాతం ఇవ్వాలి

**- మణుగూరు డివిజన్ ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :



సింగరేణి సంస్థలో వచ్చే లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు 20శాతం ఇవ్వాలని సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ మణుగూరు డివిజన్ ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన ఆదివారం స్థానిక ఎస్సీఎంసీ అండ్ ఓఎస్ఎల్‌యూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వేతన అడ్వైజర్ కమిటీ ప్రెసిడెంట్, పర్మినెంట్ వేజ్‌బోర్డు మెంబర్, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ బి.జనక్‌ప్రసాద్ రాష్ట్రప్రభుత్వంతో చర్చిస్తున్నారని, అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయన్నారు. కాంట్రాక్టు కార్మికులు ఎంతో కష్టంతో సంస్థకు లాభాలు తెస్తున్నారని, సంస్థలో వారికి కనీస సౌకర్యాలు కల్పించట్లేదన్నారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ కాంట్రాక్టు కార్మికుల పక్షాన అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రక్షణను అనుక్షణం పర్యవేక్షించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్రీనివాసాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :



పని ప్రదేశంలో సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో రక్షణను అనుక్షణం పర్యవేక్షించాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసాచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా ఎంవీటీసీ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ఫ్రంట్‌లైన్ సూపర్వైజర్ల స్ట్రక్చర్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంతో బాధ్యతతో సూపర్వైజర్లు విధినిర్వహణలో ఉండాలని, రక్షణ పరికరాలు ధరించి రక్షణ పరిధిలో పనిచేయాలన్నారు. పనిప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతిఒక్కరు రక్షణ పద్ధతులపై అవగాహన కలిగిఉండాలని, అందుకోసమే ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మధన్‌నాయక్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, షాబుద్దీన్, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, అడిషనల్ మేనేజర్ రామకృష్ణ, వీటీసీ అధ్యాపకులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

**- అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :

ఈ నెల 23న తలపెట్టిన విద్యాసంస్థల రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని మణుగూరు మండల అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మణుగూరులో ఏర్పాటుచేసిన అఖిలపక్ష విద్యార్థి సంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 19నెలలు గడుస్తున్నా విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేసిందన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయలేదన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికేట్లు ఇస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ



అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు ప్రణయ్‌కుమార్, అఖిల్, బన్నీ, మనోజ్, అశ్వవర్ధన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కరకగూడెం, ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ ఇటీవల మరణించగా వారి స్వగృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రేగ నర్సమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గ ప్రసాద్ ,టీపీసీసీ సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్ తాళ్లూరి చక్రవర్తి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆళ్ల సర్వేశ్వరరావు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నియోజకవర్గ యువజన నాయకులు మిట్టపల్లి నితిన్ ,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు,మండల నాయకులు బరపాటి వెంకన్న ,షేక్ రఫీ ,వగలబోయిన శ్రీను, రాజేంద్రప్రసాద్,రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ లో ఎస్సి కులాలకు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**- ఎస్సి కులాల పోరాట సమితి**

**వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్**


పినపాక, ప్రభాతవార్త, జూలై 21:



షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆదివారం జరిగింది. సమావేశనికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మెరా శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సి కులాలకు స్థానిక సంస్థలలో జడ్పిటిసి,ఎంపిటిసి రిజర్వేషన్ ల విషయంలో గత ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తీరని అన్యాయం జరిగింది అని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో కోల్పోయిన జడ్పిటిసి,ఎంపిటిసి ఎస్సి రిజర్వేషన్ 2025 స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ లో అయినా అమలు చేయాలని కోరారు.అదేవిధంగా జులై 23,24 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కోరుతున్నామని తెలియజేశారు. ఖమ్మం,వరంగల్, అదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల రాష్ట్ర నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు న్యాయం చేయని పక్షంలో హైదరాబాదు నుండి తిరుగుబాటు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర జిల్లా నాయకులు ఇనుముల వెంకటేశ్వర్లు,జాడి లక్ష్మయ్య, సోంపల్లి తిరుపతి,జిల్లా మహిళా నాయకురాలు,నీలం పార్వతి,జిమ్మిడి సుమన్,దాసరి రవికుమార్,జాడి కిరణ్ కుమార్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌లెంట్ ఇంటర్నేషనల్ మూన్‌డే

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :



మణుగూరు మండల కేంద్రంలోని ఎక్సలెంట్ స్టార్ హైస్కూలులో ఆదివారం ఇంటర్నేషనల్ మూన్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రునిపై మొట్టమొదటిసారిగా అడుగుపెట్టిన నీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్ వేషదారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్, కరస్పాండెంట్ ఖాధర్, డైరెక్టర్ గబ్బర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలి

**- ఐక్య ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 20 :

రాష్ట్రప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో నిట్టా రాంబాబు స్మారకస్తూప ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యా ఫెడరేషన్ సంఘం సభ్యుల సంక్షేమానికి అనునిత్యం పాటుపడుతుందన్నారు. సంఘసభ్యులల్లో ఎవరైనా మరణిస్తే రూ.6లక్షలు నగదు ఫ్యామిలీ వెల్ఫేర్‌ఫండ్ ద్వారా అందజేస్తున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం పీఆర్‌సీ నివేధిక వెంటనే తెప్పించుకొని అమలుచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు తక్షణమే విడుదల చేయాలన్నారు. వచ్చే నెలలో ఉపాధ్యాయ సమస్యల కోసం దశలవారీ పోరాటాలు నిర్వహించనున్నట్లు, ఈ పోరాటాలలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీమోహన్, ఎం.వెంకటేశ్వర్లు, తావుర్యా, దాసు, షేక్ మీరా హుస్సేన్, రాంబాబు, రాము, యశోద, ఐలయ్య, విజయలక్ష్మి, స్వరూపారాణి, కారం సీతారామయ్య, కనకలక్ష్మి, పూనెం నాగేశ్వరరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త
## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పోలంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ఇల్లందు అర్బన్, జూలై 20 ప్రభాతవార్త :

ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వి.కృష్ణయ్య ఆదేశానుసారం పోలంపల్లి గ్రామ పంచాయతీ లో ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి వి.రవి కుమార్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రు, యూత్ నాయకులూ జర్పుల ధోని అబ్యర్ధన మేరకు గ్రామంలో వివిధ సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా వైద్య నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డా.జి.వి.నరసింహ రావు స్టాఫ్



నర్స్ బి.కవిత సలీం మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## సిఆర్‌పి కుటుంబానికి ఆరు లక్షల విరాళం..

**- ఒక్కరి కోసం అందరం: చావా రవి**

ఇల్లందు అర్బన్, జూలై 20, ప్రభాతవార్త:





మండలంలోని బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో సిఆర్పి గా పనిచేస్తూ ఇటీవల మరణించిన బానోత్ మంగీలాల్ కుటుంబానికి పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సంఘ నేతలు ఆదివారం 6 లక్షల రూపాయల విరాళం చెక్కును అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో అసంఘ రాష్ట్ర కార్యదర్శి చావా రవి మాట్లాడారు. ఒకరి కోసం అందరం. అందరి కోసం ప్రతి ఒక్కరం అనే సహకార స్ఫూర్తితో యూనియన్ రాష్ట్ర కమిటీ పనిచేస్తున్నదన్నారు. దానికి అనుగుణంగానే కుటుంబ సంక్షేమ నిధిని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. యుటిఎఫ్ అంటే ఒక కుటుంబమన్నారు. సంఘంలో ఉన్న కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించడానికి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఆరు లక్షల రూపాయలు పెద్ద సహాయం కాదని, కానీ ఆ కుటుంబ అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా ఉపయోగపడుతుందన్నారు. 10, 15 సంవత్సరాల నుండి పని చేసే సీఆర్పీలు అలాగే మిగిలిపోయారని, వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు చనిపోతే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఎలు, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి ప్రకటించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, ఇల్లందు ఎంఈఓ ఉమా శంకర్, నాయకులు మురళీమోహన్, వెంకటేశ్వర్లు, కిషోర్, దాసు, జయరాజు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**- సేద్యం చేస్తున్న పోడుకు హక్కులు కల్పించాలి**

**- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నేత కారం పుల్లయ్య**

కారేపల్లి జూలై 20 ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లాలో ఐటిడిఏ లేక గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందటం లేదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ లు డిమాండ్ చేశారు. ఆదివారం సింగరేణి మండలం మాణిక్యారం గ్రామం లో సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా మారావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఏన్కూరు కేంద్రంగా ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏళ్ల తరబడి సేద్యం చేస్తున్న పోడుకు ప్రభుత్వం హక్కులు కల్పించకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు పోడు సాగు చేస్తున్న వారందరికీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కులు లేక పోడు దారులకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని, వాటిని నివారించాలని కోరారు. మాణిక్యారం ఎర్రబోడు ప్రాంతంలో పోడు దారులపై పెట్టిన కేసులు ఎత్తి వేయ్యాలని, అటవీశాఖ అధికారుల హామీ ఇచ్చినట్లు ప్లాంటేషన్ పోడుకు ప్రత్యామ్నాయ పోడు ను చూపటం ద్వారా వివాదానికి తెరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కరపటి సీతారాములు కిన్నెర రామచంద్రయ్య, బండ్ల జోగయ్య, ఎల్లెబోయిన రాఘవులు, ఎరిపోతు భద్రయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య, కుర్సం శీను, కల్తి భద్రయ్య, కరపటి సీతమ్మ, చరప వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టేకుల తండాలో వైభవంగా బోనాల వేడుకలు

**- గ్రామ దేవతలకు పూజలు అలరించిన నృత్యాలు**

**- అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లింపు**

కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం టేకుల తండాలో ఆదివారం బోనాల వే డుకలను ఘనంగా నిర్వహిం చారు.గ్రామ దేవతలు ము త్యాలమ్మ తల్లి,బొడ్డాయిలకు గ్రామస్తులు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.గ్రామస్తులంతా కలిసికట్టుగా డప్పు చప్పుడితో డీజే మోతలతో మహిళలు కు టుంబ సమేతంగా భారీ సం ఖ్యలో బోనాలను ఎత్తి ప్రదర్శన నిర్వహించారు. ఆనందోత్సవంతో నృత్యాలు చేసి సందడి చేశారు.దీంతో గ్రామంలో కోలాహలం తో పా టు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.భక్తి శ్రద్ధలతో పూజలు చేసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని,పశు సం పద పెరగాలని,ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని బోనాలను సమర్పిస్తూ మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సపావట్ కిషన్, సభ్యులు లకావత్ నందా,గు గులోత్ అభిమాన్,నిర్వాహకు లు లకావత్ సురేష్,జరపల రె డ్డి నాయక్,మాజీ సర్పంచులు శంకర్, మాన్సి ంగ్,మంగీలాల్, రాంబాయి,అచ్చమ్మ,ఉప సర్పంచ్ దూప్ సింగ్,ప్రసాద్, రమేష్, భీమా,వెంకట్రాం, జేత్యా,రాంబాబు మహిళలు, యువకులు,గ్రామస్తులు పాల్గొ న్నారు.అదే విధంగా మండల పరిధిలోని జాస్తిపల్లి,బండిపా డు తదితర గ్రామాల్లో కూడా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,గ్రామస్తులు,యువ జనులు వేడుకలలో పాల్గొన్నా రు. మహిళలు బోనాలతో ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లిం చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన కృష్ణయ్య, ఎర్రబోయిన లక్ష్మీనారాయ ణ తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- నేడు జీఎం కార్యాలయం ముందు ధర్నా**

ఇల్లందు అర్బన్, జూలై 20, ప్రభాతవార్త :




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ, రాష్ట్ర మహాసభల సందర్భంగా, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ చేయాలని, రంగాల వారీగా ఆయా అధికారులకు వినతి పత్రాలు ఇస్తూ జిల్లా కేంద్రంలో ఈనెల 31న ప్రదర్శన ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఇల్లందు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు జిఎం ఆఫీస్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈరోజు చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) మెమోరియల్ ట్రస్టు భవనంలో, మూడ్ బాలు చౌహాన్ అధ్యక్షతన బ్రాంచ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ బ్రాంచ్ కమిటీ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు పాల్గొని మాట్లాడుతూ! సింగరేణిలో 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు నేడు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు డివిజన్లోని కేసిసి సోలార్ రైల్వేసైడింగ్ జెకె సివిల్ రోడ్ క్లీనింగ్ తదితర టెండర్లను మ్యాన్ పవర్ తగ్గించి పంపడం వల్ల కార్పొరేట్ నుంచి టెండర్లు తిరిగి వస్తున్నాయి తద్వారా కార్మికులకు టెండర్ అయిపోయిందని అధికారులు చెబుతుండడం వల్ల ఈరోజు కార్మికులు ఇంతకాలం సింగరేణి మీద ఆధారపడి చాలీచాలని వేతనాలతో పనులు నిర్వహిస్తూ టెండర్లు లేక రెండు మూడు నెలల నుండి ఎక్కడ పని దొరకక కుటుంబాలు పస్తులు ఉంటున్నాయి అన్నారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఇల్లందు డివిజన్లోని లేబర్ సప్లై కాంట్రాక్టర్లకు 2014 నుండి, 2025 వరకు పాత ఎస్ ఆర్ ప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారని అన్ని రేట్లు పెరుగాయని కాంట్రాక్టర్ లేబర్ మ్యాన్యువల్ పెంచాలని వారు టెండర్లు వేయకుండా వారి యొక్క నిరసనను తెలియజేస్తున్నారని. ఇది న్యాయమైన సమస్యని వెంటనే ఈ కాంట్రాక్టు మ్యానువల్ రేట్లు పెంచే విధంగా సింగరేణి యాజమాన్యం చూడాలని అన్నారు. రేపు జరిగే జిఎం ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వీరన్న రామకృష్ణ శీను హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలిజెన్స్ బృందం సందర్శన

ఇల్లందు టౌన్, జూలై 20, ప్రభాతవార్త:



మండలంలోని ఏజిహెచ్ఎస్ రొంపేడు పాఠశాలలను ఆదివారం ఇంటిలిజెన్స్ కృష్ణమూర్తి బృందం సందర్శించారు. పరిసరాలను పరిశీలించి, స్టాక్ అండ్ ఇష్యూ రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో ఉన్న ప్రొవిజన్స్ లను, కిచెన్ రూమ్, వంట సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలకు నాణ్యతమైన ఆహారం అందించాలని, గుణాత్మకమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. పద్మ, ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగు...... కొనసాగేనా...?

**- తుమ్మల చెరువు లోనికి చేరని నీళ్లు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 20:**



మండలంలో సుమారుగా ఎనిమిది వేల ఎకరాల ఆయకట్టు గల ప్రసిద్ధి గాంచిన కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకమయ్యింది. ఈ తుమ్మల చెరువు నీటి ద్వారా మొండికుంట, బి జీ కొత్తూరు, ఆనందాపురం, మల్లెల మడుగు, రామచంద్రాపురం, నెల్లిపాక మొదలగు ఐదు గ్రామ పంచాయతీ ల పరిధిలోని రైతుల భూములకు సాగునీరు అందేది. ప్రతీ సంవత్సరం జూలై నెల అర్ధ భాగం కల్లా అరణ్య ప్రాంతాల్లోవర్షాలు సమృద్ధిగా పడి లోతు వాగు, గొందిగూడెం ఇసుకవాగు ద్వారా తుమ్మల చెరువులోకి నీళ్లు చేరేవి. ఈ నీటిని చెరువు తూములు తెరిచి కుందారం, చదలవాడ, పూరవాయ కాలువలకు నీటిని వదిలి సాగునీరు అందించేవారు. ఈ తూములు రైతులు నాట్లు వేసే సమయానికి కనీసం 14 నుండి 15 అడుగుల నీరు చెరువులోకి చేరితేనే తెరిచి సాగునీరు వదిలే అవకాశం. కానీ ఇప్పటి వరకు 11 అడుగుల మేర మాత్రమే నీటి లభ్యత ఉంది. ఈ సంవత్సరంలో గత వేసవిలో పడిన వర్షాలు తప్ప వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు లేకపోవటం తో నీళ్ల రాక ఆయకట్టు రైతులు అయోమయం లో పడ్డారు. బోర్లు, బావులు వున్న పది శాతం రైతులు మాత్రమే మోటార్ల ద్వారా తమ పొలాలకు సాగు నీరు అందించి నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. మిగిలిన తొంభై శాతం రైతులు భారీ వర్షాలు పడి తుమ్మల చెరువు కు నీరు వస్తె తప్ప సాగు చేసే పరిస్థితి లేదు. ఇప్పటికే వరి నార్లు పోసి దాదాపు నెల రోజులు కావటంతో నార్లు కూడా ముదురు నార్లు అయి దిగుబడి కూడా తగ్గే అవకాశం లేకపోలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో పక్కనే ఉన్న సీతారామా పంపు హౌస్ నుండి నీళ్లు తుమ్మల చెరువుకు తరలించడం తప్ప వేరే మార్గం లేదు. అయితే ఈ పనులు కూడా రబీ సీజన్ వరకు పూర్తి అయ్యే అవకాశం ఉండటంతో ప్రస్తుతానికి తాత్కాలికంగా అయినా ఒక పంపు ఏర్పాటు చేసి ఈ ఖరీఫ్ సీజన్ కు పక్కనే పారుతున్న సీతారామ కాలువ నుండి నీళ్లు ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైనా దుర్గ ప్రసాద్

**- శుభాకాంక్షలు తెలియజేసిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో నూతనంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైన నల్లపు దుర్గ ప్రసాద్ మండలానికి విచ్చేసిన సందర్భంగా వారినీ స్వగృహానికి ఆహ్వానించి, టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ ,తాళ్లూరి చక్రవర్తి, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆళ్ల సర్వేశ్వరరావు తో కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన నాయకులు మిట్టపల్లి నితిన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు బరపాటి వెంకన్న, షేక్ రఫీ, వగలబోయిన శ్రీను, రాజేంద్రప్రసాద్, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన కొత్తగూడెం...

**- మహంకాళి అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పణ**

**- పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జూలై 20 – ప్రభాతవార్త:**





ఆషాడమాసం చివరి ఆదివారం కావడంతో బోనాల సందడి నెలకొంది. కొత్తగూడెం పట్టణమంతా బోనమెత్తింది. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా కుటుంబ సభ్యులంతా బోనాల సంబురాల్లో పాల్గొన్నారు. మహిళలు అందరూ కలిసి అమ్మవారికి ప్రత్యేకంగా బోనం తయారు చేసి సమర్పించుకున్నారు. కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డలో ఉన్న మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఎంతో సందడిగా ఈ బోనాల జాతర జరిగింది. పట్టణ ప్రజలంతా మేళతాళాలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలంతా చల్లంగా ఉండాలని వేడుకున్నారు. అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శనివారం అర్ధరాత్రి భారీ వర్షం....

**- ఆదివారం అన్నదాత ముఖంలో ఆనందం....**

**- ఎరువు దుకాణాల వద్ద రైతుల సందడి**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**






ఈ ఏడాది వ్యవసాయ సీజన్లో గత 20 రోజులుగా వానలు ముఖం చాటు వెయ్యడం వానల కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న రైతులు తమ పత్తి మరియు క్రరీ వేత వరి నీరు లేక ఎండిపోతున్న పంటలను చూస్తూ ఉండటం తప్ప ఏమీ చేయలేని నీసహాయ స్థితిలో ఉన్న అన్నదాతలకు శనివారం అర్ధరాత్రి మండల వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో ఆదివారం ఉదయాన్నే అన్నదాత ముఖంలో ఆనందం తో పత్తి చేలకు ఎరువులు వేసే అందుకు మండలంలో ఏ ఎరువుల దుకాణాల వద్ద చూసిన రైతులు బారులు తీరినారు ఎరువులు కొనేందుకు దుకాణాల వద్ద పదుల సంఖ్యలో అన్నదాతలు దర్శనమిస్తున్నారు. ఎరువులు కొని నేరుగా చేల వద్దకే మందు కట్టలను ఆటోలు ట్రాక్టర్ల ద్వారా తరలించి న ఎరువులను ఎటు చూసిన పత్తి చేలకు అడుగు మందులు వేస్తున్న రైతులే దర్శనమిస్తున్నారు నేడు జరుపుకునే బోనాలు పండుగను ఆదివారం మే అన్నదాతలు తమ పంట పొలాల్లో ముందుగానే పండగ వాతావరణం లా మందులేస్తూ రైతులు ఆనందంతో ప్రభాత వార్తతో పలువురు అన్నదాతలు మాట్లాడుతూ గత 20 రోజులు నుండి వానలు లేక పోవడం మరో ప్రక్క రెండవ ఎండాకాలం మాదిరిగా దంచి కొడుతున్న ఎండలకు పత్తి మొక్కలు ఎండిపోతున్న క్రమంలో శనివారం అర్ధ రాత్రి కురిసిన వర్షం రైతులకు కొన్ని కోట్ల రూపాయలు మిగిలిచ్చిందని అన్నారు. ఈ వాన రైతుల పంటలకు ఎంతో మేలు చేకూర్తుందన్నారు వాగులో కుంటలలో నీరు చేరుతుంది అదేవిధంగా చెరువులలో కూడా నీరు చేరే అవకాశం ఉందని అన్నారు. ఇలాగే వానలు వస్తే వరి నాట్లు కూడా మొదలవుతాయని పలువురు రైతులు ప్రభాతవార్తకు తెలిపారు.




# కాంగ్రెస్ కార్యకర్తలకు సహాయం

**అశ్వారావుపేట రూరల్ జూలై 20 ప్రభాతవార్త**



అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు అశ్వరావు పేట మండల సేవాదళ్ అధ్యక్షులు తమ్మిశెట్టి పోసి బాబు ఆధ్వర్యంలో ఆదివారం సహాయం చేశారు. మండలంలోని గుమ్మడవల్లి పంచాయితీ కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అశ్వరావుపేట మండల సేవదాళ్ జనరల్ సెక్రెటరీ షేక్ సుకూర్ ప్రమాదవశాత్తు కాలు విరిగింది. ఆపరేషన్ చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొర్రి రాజు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేపించుకుంటూ శనివారం హైద్రాబాద్ లో ఆపరేషన్ చేపించుకొని ఇంటి వద్ద ఉంటున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను తమ వంతు బాధ్యతగా కాపాడుకునేందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాలతో 25 కేజీల బియ్యం, కొంత నగదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడవల్లి పంచాయతీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివరాశి సురేష్, యాకుబ్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ఎస్సి కాలనీకి చెందిన నైనారపు పెద్దలక్ష్మి ఇటీవల మరణించగా వారి దశదిన కర్మలకు నిమిత్తం కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 20:**

మండలం మిట్టగూడెం గ్రామం నందు సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు మందడపు వెంకటేశ్వరరావు దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ,ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య, ఒరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎండి.బహుదూర్

**తల్లాడ, జులై 20, ప్రభాతవార్త :**



తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎండి. బహుదూర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం తల్లాడలో జరిగిన సమావేశంలో వార్త దినపత్రికలో సీనియర్ జర్నలిస్టుగా ఉన్న ఎండి. బహుదూర్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 24వ తేదీన వైరా పట్టణంలో జరిగిన టియూడబ్ల్యూజే (ఐజేయూ) ఖమ్మం జిల్లా మహాసభ జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు తల్లాడ మండలం నుండి తరలిరావాలని సమావేశం నిర్ణయించింది. ఎన్నో ఏళ్ళుగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారికి ప్రభుత్వం నేటి వరకు



కుంట స్థలం కూడా నివాసం ఉండటానికి చొరవచూపడం లేదని సమావేశం అభిప్రాయపడింది. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని తీర్మానించింది. ఈ సందర్భంగా సన్మానించి, స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులతో పాటు రాష్ట్ర అధ్యక్షులు విరాత్ అలీ, కె. రాంనారాయణ, వనం వెంకటేశ్వర్లు, ఏ. వెంకటేశ్వరరావులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దాసరి శ్రీనివాసరావు, కె. సురేందర్‌రెడ్డి, గొర్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్, నారపోగు ప్రసాద్, గొల్లమందల ప్రేమ్‌కుమార్, గొర్ల నరసింహారావు, గోనా శ్రీనివాసరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా పట్టణ టాక్సీ స్టాండ్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాలు సంబరాలు

**వైరా జులై 20 ప్రభాతవార్త :**

వైరా పట్టణ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గార్ల వద్ద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా అసోసియేషన్ సంఘం నాయకులు రేచర్ల రామారావు మాట్లాడుతూ ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాల



జాతర మహోత్సవాలు జరుపుకోవడం మంచి శుభప్రదం అని అన్నారు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు డ్రైవర్స్ ఓనర్స్ పాల్గొన్నారు.

# ప్రభావిత గ్రామాల్లో సింగరేణి సంస్థ సేవా కార్యక్రమాలు

- ప్రజలకు అందుబాటులో వైద్య శిబిరం
- జనరల్ మేనేజర్ కృష్ణయ్య
- సింగరేణి కాలరీస్ సహకారంతో పొలంపల్లిలో మెడికల్ క్యాంపు

**కారేపల్లి జూలై 20 ప్రభాతవార్త :**

ప్రాంతాల్లో ఓసి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సింగరేణి సంస్థ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య అన్నారు మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతం పోలంపల్లి గ్రామపంచాయతీలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులను అందజేస్తున్నామన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన పోలంపల్లిలో సింగరేణి సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



సంస్థ సహకారంతో ఇప్పటికే అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో రహదారుల ఏర్పాటు మంచి నీటి సౌకర్యం సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూపీఎస్ఆర్ యూత్ మండల అధ్యక్షుడు, యువ నాయకుడు జర్పుల ధోనీ నాయక్ ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధోనీనాయక్ ను ఆదర్శంగా తీసుకుని, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సింగరేణి యాజమాన్యానికి, ఏర్పాటు చేయించిన ధోని నాయక్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు, డాక్టర్ నరసింహారావు, స్టాఫ్ నర్స్ కవిత, ఫార్మసిస్ట్ సలీం, యువజన నాయకులు జర్పుల రాజ్ కుమార్, వినోద్, రాజేందర్, వినాయక్, భద్రాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో కొత్తపల్లి కృష్ణారావుకు పురస్కారం

- పర్యావరణమే మనకు రక్షాభరణం కవితకు సాహితీ పురస్కారం అందుకున్న కొత్తపల్లికి శుభాకాంక్షలు వెల్లువ

**కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త :**

మల్లెతీగ సాహిత్య మాసపత్రిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఆదివారం జరిగిన కవి సమ్మేళనంలో ఖమ్మం నుండి కొత్తపల్లి కృష్ణా రావు కు సాహితీ పురస్కారం లభించింది. ఆంధ్ర ప్రదేశ్ రా ష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశ చేతుల మీదుగా పురస్కారం కొత్తపల్లి కృష్ణారా వు అందుకున్నారు. ఈ కార్యక్ర మాన్ని మల్లెతీగ మాస పత్రిక సంపాదకులు, కవి, కార్టూనిస్ట్ కలిమిశ్రీ , ప్రముఖ పాత్రికేయు డు డాక్టర్ ఘంటా విజయ్ కుమార్, డాక్టర్ దుర్గా కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కవి సమ్మేళనంలో కొత్తపల్లి కృష్ణా రావు పర్యావరణమే మనకు రక్షాభరణంఖీ అన్న కవితకు ఈ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమం



విజయవాడ గవ ర్నర్ పేట లోని అంబేద్కర్ సా మాజిక న్యాయ మహా శిల్పం చెంత "" ప్రణామం ఖీ ఈతరం కవుల కవితా వాగ్దానం పేరిట జాతీయ స్థాయిలో కవి సమ్మేళ నం నిర్వహించడం జరిగింది. కామేపల్లిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న కృష్ణారావుకు జాతీయ స్థాయిలో సాహితీ పురస్కారం లభించడం ప ట్ల మండల ప్రజలు, ప్రజా ప్రతిని ధులు, అధికారులు, ఉద్యోగు లు, వైద్య సిబ్బంది హర్షం వ్య క్తం చేశారు. కృష్ణారావు ప్రతిభ ను ప్రశంసించారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# జిల్లా లయన్స్ క్లబ్ ఉత్తమ బెస్ట్ ప్రెసిడెంట్‌గా బెల్లంకొండ ఆంజనేయులు

**తల్లాడ, జులై 20, ప్రభాతవార్త :**




నల్గొండ జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన లయన్స్ క్లబ్ యాన్యువల్ అవార్డ్స్ సెలబ్రేషన్స్ నందు తల్లాడకు చెందిన 2024-2025 సంవత్సరానికి గాను బెల్లంకొండ ఆంజనేయులు ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా అవార్డు అందుకోవటం చాలా సంతోషదాయకమని తల్లాడ లయన్స్ క్లబ్ తెలిపారు. జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమం ప్రెసిడెంట్‌గా బెల్లంకొండ ఆంజనేయులు, థర్డ్ బెస్ట్ సెక్రటరీగా కటికి వెంకటేశ్వర్లులకు అవార్డులు ప్రకటించగా అంతర్జాతీయ స్థాయిలో చేసిన సేవా కార్యక్రమాలకు గాను యూత్ ఎంపవర్మెంట్ డయాబెటిక్ క్యాంప్స్, హంగర్ రిలీఫ్, ఎన్విరాన్మెంటల్, డిజాస్టర్ రిలీఫ్, హ్యూమానిటీ ఎఫర్ట్స్ అవార్డులు మొత్తం తొమ్మిది అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులుగా అవార్డు అందుకున్న బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ క్లబ్ పెద్దలు దారా శ్రీనివారావు, లక్ష్మారెడ్డి, జవ్వాజి నగేష్, వెంకటనారాయణరెడ్డితో పాటు మా క్లబ్ సభ్యులంతా సహకరించడంతో పాటుగా ముఖ్యంగా పెనుగొండ ఉపేంద్రరావు, పూలబాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి, కోశాధికారులతో పాటుగా పలువురు సహకరించారని తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కూడా తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యులందరూ అన్ని కార్యక్రమాల్లో పాల్గొని జిల్లాలో ఉత్తమ స్థానంలో ఉండాలని కోరారు.

# అబద్దపు ప్రచారాలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ, జులై 20, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలతో కాలం గడుపుతున్నారని బీఆర్ఎస్ మండల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం తల్లాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలుచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అభివృద్ధి ప్రదాత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడటం, వ్యక్తిగతంగా దూషించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ధ్యేయంగా పెట్టుకుని పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన ఉమ్మడి ఖమ్మంజిల్లాను సస్యశ్యామలం చేసి సీతారామ ప్రాజెక్టు నిర్మాణం 90 శాతం మేరకు పూర్తి చేస్తే సీతారామ ప్రాజెక్టు తమ ఘనతేనని కాంగ్రెస్ పార్టీ మంత్రులు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి అబద్ధపు ప్రచారాలు మానుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు, మువ్వా మురళీధరరావు, వజ్రాల రామిరెడ్డి, వీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అమలుకు నోచుకోని వాగ్దానాలు

## - కల్లూరుకు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంటో చూపాలి

## - బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫైర్



కల్లూరు, జులై 20, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయినప్పటికీ స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి కల్లూరు కు చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. అంతేకాకుండా అభివృద్ధికి నోచుకోని వాగ్దానాలని సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సీనియర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు ఫైర్ అయ్యారు. కల్లూరు లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీనియర్ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రమైన కల్లూరు లో మాజీ శాసనసభ్యులుసండ్ర వెంకట వీరయ్య బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని పేర్కొన్నారు. కల్లూరులో స్టేడియం, 30 పడకల ప్రభుత్వాసుపత్రి, బస్ స్టేషన్, నేటి పారుదల శాఖ ఎస్సీ కార్యాలయం, షాది ఖానా, తోపాటు ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రస్తుత శాసన సభ్యురాలు కల్లూరు కు చేసిన పనేంటో ప్రజలకు తెలియచెప్పాలని సూచించారు. కల్లూరు లో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి తాను సీఎం అన్న విషయం మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడారు ఆ విషయం దృష్టిలో పెట్టుకొని కేటీఆర్ ఖండించారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా పై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఎన్నికల సమయంలో 6, పథకాలు, 420 హామీలు ఇచ్చి ప్రజల మభ్యపెట్టి గెలిచారని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హ్యాంలో నిర్మాణం అయితే కాంగ్రెస్ నాయకులే ఆ ప్రాజెక్టును కట్టినట్టు చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల నిజ స్వరూపం ప్రజలకు అర్థమైందని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పై విమర్శించినట్లయితే తమ నుండి ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కరరావు, నర్వనేని అంజయ్య, సూర్యనారాయణ, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, వల్లభనేని రవి, షరాబు వెంకటేశ్వరరావు, సయ్యద్ రావూఫ్, ఖమ్మంపాటి పుల్లారావు. పలువురు మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం అజరామరం

## - మరో వందేళ్లయినా ప్రజలతోనే

## - సమసమాజ స్థాపనే ధ్యేయం

## - ఇష్టాను సారంగా పొంగితే పొయ్యిపాలే

## - స్థానిక సమరంలో అవసరమైతే ఒంటరి పోరు

## - ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతజయంతి వేడుక

## - ప్రపంచ దేశాల నుండి తరలిరానున్న కమ్యూనిస్టు యోధులు

## - అంతా ప్రజలతో మమేకమై పనిచేద్దాం : కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

కమ్యూనిజం అజరామరం అని, మనిషి మనుగడ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని, ఈ వందే ళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిందని, రాబోయే వందేళ్ల కూడా అనునిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల 8వ మహాసభ ఆదివారం ఎన్ కె నగర్ లోని కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. సభా ప్రాంగణం సిపిఐ జెండాలతో ఎరుపెక్కగా, మహాసభ ప్రారంభ సూచికగా అరుణపతాకాన్ని కూనంనేని ఆవిష్కరించారు. సిహెచ్ మాధవరావు, పి రామచందర్, బదావత్ సుగుణ, తోట రాజు, పొలమూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకుల కోసం పుట్టిన పార్టీ సిపిఐ అని, అధికారం ఉన్నా లేకున్నా సమసమాజ స్థాపనే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పూటకో పార్టీ మారి రోజుకో కండువా కప్పుకోవడం గొప్పేంకాదని, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ప్రజలకు మేలు చేసేందుకు పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఇప్పుడు న్నకొన్ని రాజకీయ పార్టీలు బూర్జువా పోకడలతో అటువారు ఇటువారు అటు మారుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని యద్దేవా చేశారు. మేమే గెలిపించామంటూ కొందరు గొప్పలు పోతున్నారని, కానీ కమ్యూనిస్టులే లేకుంటే మీ పరిస్థితి ఏంటో వారే అర్థం చేసుకుంటే మంచిదన్నారు. తెప్పదాటిన తర్వాత దాన్ని తగులబెట్టే గుణం ఉ న్నవారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇష్టాను సారంగా పొంగి తే పొయ్యిపాలు కాక తప్పదన్నారు. ఇదే పరిస్థితి బిఆర్ఎస్ పార్టీకి పట్టిందని గుర్తు చేశారు. ప్రపంచం వ్యాప్తంగా 260 కోట్ల మంది ప్రజలు కమ్యూనిస్టుల పాలనలో ఉన్నారని, ప్రపంచ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీయే అతి పెద్ద పార్టీ అని చెప్పారు. ఈ నెల 9న మోడి పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త బంద్కు పిలుపునిస్తే 30 కోట్ల మంది రోడ్లమీదికి వచ్చారన్నారు. ఓట్ల కోసం డబ్బులు వెదజల్లుతూ ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాలు చేస్తున్నానరని, దామాషా పద్ధతిలో ఓట్లను లెక్కిస్తే ఎవ్వరి సత్తా ఏంటో తేలిపోతుందన్నారు. 1964వ సం. వరకు కమ్యూనిస్టులంతా కలిసే ఉన్నారని, ఆ తర్వాతే చీలికలువచ్చాయని, ఇకనైనా అంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యం మనదే అన్నారు. కేంద్రంలోని బిజేపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని, 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పుకుంటూ హతమారుస్తున్నారని, మనిషిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. శాంతిచర్చలకు సిద్దమే అంటూ మావోయిస్టులు పలుమార్లు లేఖలు విడుదల చేసినప్పటికీ దానిని ప్రక్కకు నెట్టేసి అధికారం ఉందికదా అని నరహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా శాంతిచర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వ కవాతావరణాన్ని తీసుకురావాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం రాదని, దీనిని కూడా సిపిఐ మావోయిస్టు పార్టీ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. త్వరలో స్థానిక సమరం జరగనుంది. కొందరు అంతా తామే అంటూ ఎక్కువగా ఊహించుకుంటున్నారన్నారు. అయినప్పటికీ మంచి వాతావరణంలో ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టులుగా కోరుకుంటున్నామని, ఆనాటి పరిస్థితులను బట్టి ఒంటరి పోరు చేసేందుకైనా సిపిఐ వెనుకాడదని చెప్పారు. గ్రామగ్రామా పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

### - ఖమ్మం కేంద్రంగా శతజయంతి వేడుకలు...

సిపిఐ శతజయంతి వేడుక డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా కనీవినీ ఎరుగని రీతిలో జరగబోతోందని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో కారుకూతలు కూసేవారికి చూపిస్తామన్నారు. ఈ వేడుకకు ప్రపంచ దేశాల వ్యాప్తంగా కమ్యూనిస్టు యోధులు తరలిరానున్నట్లు కూనంనేని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ... స్థానిక సంస్థల సమరానికి అంతా సిద్ధంగా ఉండాలన్నారు. సిపిఐ చరిత్రను ప్రజల్లోనికి తీసుకెళదామని, మనుష్యులంతా ఒక్కటే అని, అంతరాలు లేని సమాజమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని ప్రజలకు చాటి చెబుదామన్నారు. పోరాటాలతో ఎరుపెక్కిన ఈ నెలలో సరికొత్త ఉత్సాహంతో ఎర్రజెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ సర్కారు నమ్మె ద్వారా బుద్ధి చెప్పామని, ప్రజా క్షేత్రంలో తప్పుడు విధానాలు అనుసరించే వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మావోయిస్టులపై పారా మిలటరీ బలగాను మోహరించి నరహత్యలు చేయడం కాదని, మీకు చేతనైతే దేశంలో పేదరికం, అసమానతలు, అంతరాలు తొలగించాలని, అందరికీ అవసరమై నవిద్యా, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇవేమీ చేతకాక విలువైన ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు కుట్రలు చేస్తూ భరతమాత పేరు చెప్పుకుంటూ దేశానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, గనగల్ల వీరస్వామి, వై.ఉదయ్ భాస్కర్, గెద్దాడు నగేష్, కంచర్ల జమలయ్య, బోనోత్ గోవింద్, బరిగల సంపూర్ణ, రమణమూర్తి, శ్రీశైలం, యాంద్ర మహేష్, ఎస్ నాగేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, జక ర్యతదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లి శ్రీకాంతాచారి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు...

## - విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి జూలై 20 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో తొలి వీర మరణం పొందిన శ్రీకాంతాచారి విగ్రహా ఏర్పాటు కొరకు సత్తుపల్లిలో సన్నాహాలు జరుగుతున్నాయి. గత వారం రోజుల నుంచి సమావేశాలు నిర్వహించి సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద ని కలిసి శ్రీకాంతాచారి విగ్రహం పెట్టడానికి స్థలం చూపించమని కోరడం జరిగింది. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మున్సిపల్ ఆఫీస్ పక్కన స్థలం కేటాయించడం పట్ల విశ్వబ్రాహ్మణుల సంఘం తరఫున ఎమ్మెల్యే కి ఆదివారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వకర్మలంతా సమావేశమై విగ్రహ ఏర్పాటుకు పెద్ద చిన్న తేడా లేకుండా మనమంతా ఐక్యతగా ఉండి విగ్ర ఏర్పాట్లు అందరం భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయం విజయవంతం చేద్దామన్నారు. విశ్వబ్రాహ్మణులు పెద్దల సమక్షంలోవిగ్ర నిర్మాణ కమిటీని ఈ దిగువ తెలిపిన వారిని విగ్రహ కమిటీ గా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వెలిశాల నాగేంద్ర చారి ప్రధాన కార్యదర్శి డి ఎన్ చారి గౌరవ అధ్యక్షులు గా ఎం రామకృష్ణ బాణాల సత్యనారాయణ, కే మోహనా చారి, అనంతోజు రాఘవాచారి, ముఖ్య సలహాదారులుగా వెలిశాల జనాచారి, ఎం ఏడుకొండలు, ఓలేటి శ్రీహరి, మునగాల వెంకటేశ్వరరావు, ఏలేశ్వరికి కృష్ణమాచారి, ఏలేశ్వరం వీరభద్రాచారి, రామకృష్ణ, ఎర్రోజు పురుషోత్తం, తదితరులను కలుపుకొని కమిటీ వేయడం జరిగినది. ఈ కమిటీ అందరూ సహకరించగలరని నూతన కమిటీ కోరుతుంది.

# ప్లాస్టిక్ భూతాన్ని ప్రపంచం నుంచి తరిమేద్దాం: తిప్పర్తి శివ

## - ప్లాస్టిక్ నివారణపై చంద్రుగొండ గ్రామంలో ప్రచారం

చంద్రుగొండ ప్రభాతవార్త :

ప్లాస్టిక్ భూతాన్ని ప్రపంచం నుంచి తరిమేయడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తిప్పర్తి శివ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే వ్యాధులు, జరిగే అనర్ధాలు పై గ్రామస్తులకు అర్థమయ్యేలా తిప్పర్తి శివ వివరించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ బారిన పడటంతో పాటు, అనేక రోగాలకు కారణం అవుతుందన్నారు. తద్వారా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ ని వ్యక్తిగతంగా వాడటం ఆపివేస్తే ప్లాస్టిక్ భూతాన్ని ప్రపంచం నుంచి తరిమేయవచ్చు అన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం తిప్పర్తి శివ ఒక యజ్ఞముల దీక్ష పొంది తన సొంత ఖర్చులతో పాంప్లెంట్లు ముద్రించి జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించడం పట్ల ప్రకృతి ప్రేమికుల తో పాటు, పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షులు షేక్ ఆసిఫ్, మాజీ అధ్యక్షులు కాకటి రవిబాబు, ఎలక్ట్రిషన్స్ షేక్ మస్తాన్, ఐనోల్ లక్ష్మణ్, ఖలీల్, ప్లాస్టిక్ నిర్మూలన బృందం సభ్యులు బాబ్జి, కృష్ణమాచారి, వెంకటేశ్వరరావు, బోస్, ప్రేమ్, నరేష్, చరణ్, విశ్వక్, చారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తా.. మాజీ ఎమ్మెల్యే కందాళ

- తిరుమలయపాలెం మండలంలో కందాళ విస్తృత పర్యటన...
- రాజారం గ్రామం నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి చేరికలు...
- అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శలు, పలకరింపులు...
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చిన మాజీ ఎమ్మెల్యే

తిరుమలాయపాలెం, జూలై 20(ప్రభాతవార్త) :



చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే కంధాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం పర్యటనలో భాగంగా కందాల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రంగాపురం బాలకృష్ణ గౌడ్ అధ్యక్షత వహించగా యువ నాయకుడు బాణాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 40 మంది కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి కంధాళ సాధారంగా పార్టీలోకి



ఆహ్వానించారు.ప్రతి ఒక్క పేద ప్రజలకు అండగా నేనున్నానట్టు భరోసా కల్పించారు.తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన జక్కుల యాదగిరి కంటి ఆపరేషన్ చేసుకొని విశ్రాంతి తీసుకుండటంతో పరామర్శించారు. జూపెడ గ్రామంలో మట్టే ఉపేందర్ తండ్రి ఈదయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాజారం గ్రామంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిక సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కందాల గ్రామాల్లో పలువురిని పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కందాళ వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న బోడ మంచ నాయక్ దేవరం దేవేందర్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కొప్పుల ఉపేందర్ రెడ్డి, కంధాళ క్రాంతి కుమార్,కొప్పుల మధుసూదన్ రెడ్డి పరికపల్లి చంద్రశేఖర్ రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆర్మీ రవి ఆలు దాసు ఆంజనేయులు బోడ బుజ్జి ఆలస్యం నాగేశ్వరరావు వంచర్ల సత్యనారాయణ రెడ్డి పుల్లూరు ప్రశాంత్ బానోత్ మల్లికార్జున్ బానోత్ మల్సూర్, మాజీ సర్పంచ్ నిమ్మల వెంకటరెడ్డి, నిమ్మల నర్సిరెడ్డి, తిప్పారెడ్డి లక్ష్మారెడ్డి, ఇందుర్తి శ్రీనివాసరెడ్డి, ఇందుర్తి రామ్ రెడ్డి, దొడ్డ స్టాలిన్ రెడ్డి,మట్టే సందీప్, మట్టే నాగరాజు, మట్టే మహేష్, మట్టే ఉపేందర్, కనకం గురుమూర్తి, మట్టే వీరస్వామి, మట్టే సత్యం,సంపంగి గణేష్, సంపంగి శ్రీనివాస్, మట్టే రాంబాబు, బొల్లికొండ శేఖర్, బొల్లికొండ రమేష్,మట్టే సుదర్శన్,బానోత్ శ్రీనివాస్,వీరబోయిన మోనిక శ్రీనివాస్,అన్నం లింగారెడ్డి, గుండెబోయిన గంగయ్య, బాణాల మధుసూదన్ రెడ్డి వరిగడ్డి వీరన్న నిమ్మల హరీష్ పెద్ద గొల్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉన్నం బ్రహ్మయ్య

నేలకొండపల్లి, జూలై 20 ప్రభాతవార్త :

గువ్వలగూడెం గ్రామానికి చెందిన వంగూరి కమలమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతురాలు కమలమ్మ భౌతిక కాయం ను సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు శాఖమూరి సతీష్ ,రమేష్, షేక్.



జానీమియా, వెంకటనారాయణ, షేక్.నిజాం ఆలీ, సైదులు వెంకటేశ్వర్లు, మహేశ్వరరావు, బిక్షం, రవి, గణేష్, శ్రీను, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సిపిఐ రామవరం శాఖ బ్రాంచ్ కార్యదర్శి గా కామ్రేడ్ మర్రి గోపికృష్ణ

- క్రమశిక్షణ గల కమ్యూనిస్టు నాయకునికి దక్కిన గౌరవం

కొత్తగూడెం టౌన్, జూలై 20 – ప్రభాతవార్త:

రామవరం ఎస్ సి బి నగర్ నందు శెట్టిబలిజ సంఘ భవనం లో 14,15,16,17,18,19 వార్డుల మరియు ప్రశాంతి నగర్ గ్రామ ,2 ఇంక్లైన్ గ్రామ పంచాయతీల శాఖల పరిధి మహాసభ లో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా ఆధ్వర్యంలో జరిగిన రామవరం శాఖ బ్రాంచ్ కార్యదర్శిగా మర్రి గోపికృష్ణ ఎన్నుకోబడ్డారు. విద్యార్థి దశ నుండి సుదీర్ఘంగా సీపీఐ పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న మర్రి గోపీకృష్ణను రామవరం శాఖ కార్యదర్శి అభ్యర్థిగా గుత్తుల శ్రీనివాస్ ప్రతిపాదించగా శాఖ మహాసభలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా మాట్లాడుతూ భారత కమ్యునిస్టు పార్టీ వందేండ్ల పూర్తవుతున్న సందర్భంగా కార్యకర్తలకు



శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యునిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తు ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తూ ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కునంనేని సాంబశివరావు గారి నాయకత్వం లో అనేక ప్రజా పోరాటాలు చేస్తూ నిత్యం పేద ప్రజలకు అండగా నిలబడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు అదేవిధంగా ఈ సమావేశం లో కార్యవర్గం మరియు కౌన్సిల్ సభ్యులను కూడా ప్రకటించడం జరిగింది.

# ఎమ్మెల్సీ సత్యంను ఘనంగా సత్కరించిన యాదవ సంఘం నాయకులు

కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త :

నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం సన్మాన మహోత్సవ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, అఖిలభారత రైతు సంఘం కారేపల్లి మండల కార్యదర్శి పుచ్చకాయల శ్రీను,కామేపల్లి మండల కార్యదర్శి పుచ్చకా యల కోటయ్య,సిపిఐ



జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లగూడెం గ్రామ శాఖ,సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి వెల్లడి

నేలకొండపల్లి, జూలై 20 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం నందు నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ. 14 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేలకొండపల్లి మండలం లోని 18 ఎంపీటీసీ స్థానాలు, 32 గ్రామ పంచాయితీ సర్పంచ్ ల స్థానాలను అన్నింటిని మనమే గెలుచుకోవాలని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాల్సి న బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద ఎంతో ఉందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన చెప్పారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక హోటల్ యజమాని కడియాల వెంకటేశ్వరరావును ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరు భద్రయ్య శాఖమూరి రమేష్ కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, రావెళ్ళ కృష్ణారావు, గుండా బ్రహ్మం, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్ ,వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, వల్లాల రాధాకృష్ణ, రాయపూడి నారాయణరావు, కుక్కల హనుమంతరావు, ధీరావత్ రాధాకృష్ణ, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలను పరిశీలించిన ఐబీ ఎస్ఈ

కూసుమంచి, జులై 20 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలం పాలేరు జలాశయం నుండి రైతులకు సాగునీటి కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల నీటిని విడుదల చేయగా ఆదివారం పాలేరు ఎడమ కాలువలో ప్రవహిస్తున్న నీటిని ఐబీ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. అలాగే యూటీ (అండర్ టన్నెల్ ) వద్ద మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారు గోపాల్ రావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# మీతో మీరే పోటీ పడాలి

**సమాజంలో ఉన్నత స్థాయికి చేరేందుకు ఎన్నో అవకాశాలు**

**ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది.. దానిని మీరే గుర్తించాలి-**

**జిల్లా అటవి అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**

**తలసేమియా చిన్నారులకు నోట్ బుక్స్, మందులు, బ్యాగులు పంపిణీ**

**అర్బన్ అటవి పార్క్‌లో చిన్నారులతో కలిసి మొక్కలు నాటిన డీ. ఎఫ్. ఓ**



ఖమ్మం, విద్యా విభాగం జూలై 20, ప్రభాతవార్త:

సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పక్కవారితో పోటీ పడకూడదని మీకు మీరే పోటీ పడాలని.. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా సాధన చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల అటవీ పార్క్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ పుస్తకాలు, ప్యాడ్స్ , మందులు, బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు అర్బన్ పార్క్ లో చిన్నారులతో కలిసి వనమహోత్సవంలో డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి తనను ప్రోత్సహించేవాడని, తనలోని ప్రతిభను గుర్తించుకునేందుకు తనలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. తన తండ్రిలో ఉన్న పాజిటివ్ ఆలోచనలే తనను ఈ స్థాయికి చేర్చాయని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రి నెగిటివ్ ఆలోచనలతో కాకుండా పాజిటివ్‌గా ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పిల్లలు ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలరని అన్నారు. పిల్లల్లో ఉన్న వ్యాధిని చూడవద్దని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో ఐదవ ఫిల్లర్‌గా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలాంటి సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థ ప్రభుత్వం నుండి వచ్చే సాయం కోసం ఎదురు చూడకుండా పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని అన్నారు. అర్బన్ పార్క్ పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పార్క్‌లో పిల్లలు సెలవు రోజుల్లో సరదాగా గడపవచ్చని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అటవీ శాఖ అధికారులు అండగా నిలబడడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రక్తదానం చేసి తమ పిల్లల్లో ధైర్యం నింపారని అన్నారు. ఒక రోజు అర్బన్ అటవీ పార్క్‌లో పిల్లలు సరదాగా గడిపేలా అధికారులతో కలిసి చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. 50 మంది చిన్నారులకు మమత మేడమ్ ఉచితంగా నోట్‌బుక్స్, ప్యాడ్స్ అందించారని, అటవీ అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారని, ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా చిన్నారులు నిశ్చింతగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో నాగేశ్వరరావు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, పి.రవిచందర్, పర్యావరణ అవార్డు గ్రహీత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

ఖమ్మం, జూలై 20, ప్రభాతవార్త

నేడు సోమవారం రోజున (జూలై 21) బోనాలు పండుగ పురస్కరించుకుని ప్రభుత్వ సెలవు సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జూలై 21న సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించుట లేదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, కలెక్టరేట్ కు ప్రజలు ఎవ్వరు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం, జూలై 20 – ప్రభాతవార్త:




ఈ నెల 21వ తేదీ సోమవారం బోనాలు పండుగ ప్రభుత్వ సెలవు ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# పెద్ద ఆసుపత్రిలో పేదల ఇక్కట్లు

**దశాబ్ద కాలంగా అడ్రస్ లేని అంబులెన్స్..**

**స్పందించని ప్రభుత్వం..**

**వంద పడకలుగా మారినా.. మారని దుస్థితి**

ఇల్లందు, ప్రభాతవార్త




ఇల్లందు నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం.. ఇక్కడ పేద ప్రజానీకమే ఎక్కువ.. ఇల్లందు పట్టణం, మండలం కలిపి సుమారు 60 వేల మంది జనాభా కలిగి ఉన్నాయి.. ఈ ప్రాంతాల నుండే ఎక్కువ మంది ప్రజలు ఈ ఆసుపత్రికి వస్తూ ఉంటారు.. ఇతర ప్రాంతాల్లో ఏమైనా రోడ్డు ప్రమాదాలు జరిగినా, ఎవరైనా చనిపోయిన ఈ ఆసుపత్రికి తీసుకొస్తూ ఉంటారు.. ఇక్కడ ప్రజానీకానికి ఆరోగ్య సమస్యలు వస్తే సంవత్సరాలుగా ఈ పెద్ద ఆసుపత్రి పెద్దన్న పాత్ర పోషిస్తున్నది.. ఇక్కడ అవుట్ పేషెంట్లు రోజుకి సుమారు 6నుండి 7 వందల వరకు నిత్యం వస్తుంటారు.. అంతవరకు బాగానే ఉంది..కానీ రోగులకు అత్యవసర పరిస్థితులు వస్తే ఇతర ప్రాంతాలకు తరలించాలంటే అంబులెన్స్ సౌకర్యం లేక పేదలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.. ఆసుపత్రికి అవసరమైన అనేక సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వం ఈ చిన్న విషయంపై ఎందుకు దృష్టి పెట్టలేదో అర్థం కాని పరిస్థితి..

నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఈ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ లోకి మార్చి అభివృద్ధి చేశారు. ఇది కొంచెం పేదలకు ఉపశమనం కలిగించే విషయమే. కానీ అత్యవసర పరిస్థితుల్లో సమీప ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాలంటే అంబులెన్స్ సౌకర్యం లేదు. అయితే ఇది నెలో రెండు నెలల విషయం కాదు. సుమారు గత పది సంవత్సరాలుగా అంబులెన్స్ లేదంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ ఆస్పత్రికి వచ్చిన అత్యవసర కేసులు అంబులెన్స్ లేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా లేకపోలేదు. కొన్ని సమయాల్లో ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక గంటలకొద్దీ వేసి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ మధ్యకాలంలో కొంతమంది నిరుద్యోగులు అంబులెన్స్ లను కొనుక్కొని ఆసుపత్రి సమీపంలో అందుబాటులో ఉంచారు. అయితే పేదలు ఆ కిరాయిలను భరించే స్థితి లేదు.

**ప్రజా ప్రతినిధులు స్పందించాలి..**

దశాబ్ద కాలంగా ఈ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం లేదని విషయం తెలిసినప్పటికీ ఏ ఒక్క ప్రజా ప్రతినిధి అయినా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు ఇలా వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధుల నిధుల నుండి అంబులెన్స్ లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగి, గెలిచిన తర్వాత తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోకపోతే ఎలా అని ఏజెన్సీ పేదలు ఆవేదన చెందుతున్నారు.

**ఫలించని అధికారుల ప్రయత్నాలు..**

ఇల్లందు, చర్ల, మణుగూరు తదితర ఆసుపత్రుల్లో కూడా అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వానికి ఆర్జీలు పెడుతూనే ఉన్నారు. కానీ వారి కృషి ఫలించడం లేదని తెలుస్తోంది.

**నిర్వహణపై సందేహాలు..**

అంబులెన్స్ ను ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన తర్వాత వాటి నిర్వహణ పై సందిగ్ధం నెలకొన్నట్లు తెలుస్తుంది. అంబులెన్స్ కు డ్రైవరును సమకూర్చడంతో పాటు డీజిల్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అత్యవసర చికిత్స కోసం ఖమ్మం, కొత్తగూడెం లాంటి సుదూర ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లాలంటే రోగులే డీజిల్ పోయించుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇతర వాహనాల్లో వెళ్తే కిరాయిలను అధికంగా చెల్లించుకోవాల్సి వస్తుంది. కానీ ప్రభుత్వ అంబులెన్స్ లో డీజిల్ పోయించుకుంటే సరిపోతుంది. తక్కువ ఖర్చు అవుతుందని, అది పెద్ద ఇబ్బంది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**గవర్నర్ ను కలిసేందుకు యత్నం..**

ప్రభుత్వానికి నివేదికల పంపినా, ప్రజా ప్రతినిధులను కోరిన సమస్య పరిష్కారం కనుచూపుమేరలో లేకపోవడంతో ఏకంగా గవర్నర్ ను కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతానికి నోడల్ అధికారి గవర్నర్ కావడంతో ఆయనను కలిసి సమస్యలను వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అయితే అంబులెన్స్ ల ఆవశ్యకతతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి నివేదికలు తయారు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఇల్లందు ఏజెన్సీ ప్రాంతంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇతర ఆసుపత్రులకు అంబులెన్స్ సౌకర్యాన్ని తక్షణమే కల్పించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాను: డాక్టర్ హర్షవర్ధన్, ఆసుపత్రి సూపరింటెండెంట్.**



ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యం అత్యవసరం. పలు సందర్భాల్లో యాక్సిడెంట్ కేసులు, ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్న పేషెంట్లు ఇక్కడికి వస్తున్నారు. రోగి పరిస్థితి తీవ్రంగా ఉంటే వెంటనే జిల్లా కేంద్రాల్లోని ఇతర ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ఆయా సమయాల్లో అంబులెన్స్ లేకపోవడం రోగులకు ఇబ్బందిగానే ఉంటుంది. అంబులెన్స్ మంజూరు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాను. త్వరలోనే మంజూరు చేస్తారని ఆశిస్తున్న.